
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

5



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
శుక్రవారం 2 మే 2025

ఉష్ణోగ్రత వివరాలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	38.5	28.8
కావలి	36	29
ఆత్మకూరు	40	27
ఉదయగిరి	39	28
కందుకూరు	37	29

కార్మికులతో కలిసి అడుగులో అడుగేస్తూ..

ఆప్యాయంగా పలకిస్తూ..

ప్రజలతో మమేకమవుతూ... వారితో మాటామంతీ కలుపుతూ.. కష్టసుఖాలు తెలుసుకుంటూ.. నేనున్నానంటూ భరోసా ఇస్తూ.. ఇలా గతానికి భిన్నంగా ఆత్మకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సాగింది. తనను చూసేందుకు వచ్చిన కార్యకర్తలు, ప్రజలను పిలిచి మరీ సెల్ఫీలు తీసుకున్నారు. నెల్లూరుపాళెం గిరిజన కాలనీలో సీఎం చంద్రబాబు ప్రజలకు అభివాదం చేస్తూ హుషారుగా, ఉల్లాసంగా ముందుకు సాగారు. బాలబాలికలతో ముచ్చటించారు. గిరిజన కుటుంబాలతో సెల్ఫీలు, ఫొటోలు దిగారు. వారి కష్టసుఖాలను తెలుసుకుంటూనే అన్నిటినీ నెరవేర్చుతానని భరోసా ఇచ్చారు. సాక్షాత్తు ముఖ్యమంత్రే స్వయంగా తమ కాలనీకి రావడం, ఆప్యాయంగా పలకరించడంతో గిరిజనుల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

● పంథా మార్చిన సీఎం చంద్రబాబు ● పాలనతోపాటు పార్టీకి ప్రాధాన్యం



ప్రభుత్వాధినేతగా పాలనావ్యవహారాలు ఎన్ని ఉన్నా వాటికి సమాంతరంగా కార్యకర్తల కలయికకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమాల కోసం ఏ జిల్లాకు వెళ్లినా అక్కడి కార్యకర్తలతో మమేకం అవుతున్నారు. గురువారం ఆత్మకూరు కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు ఈ విషయాన్ని ప్రకటించారు. 'ఇంతకు ముందు వరకు నేను ప్రభుత్వ కార్యక్రమాలను చూసుకొని వెళ్లిపోయేవాడిని. కార్యకర్తలను కలిసేవాడిని కాను. దీనివల్ల రాజకీయంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. అందుకే ఇకపై నేను అధికార పర్యటన నిమిత్తం వచ్చినా తప్పనిసరిగా ఆ ప్రాంతాల కార్యకర్తలను కలుస్తాను. వారితో కొంతసేపు గడుపుతాను.. వారి కష్టాలను, భావాలను, సలహాలను, సూచనలను తీసుకుంటాను' అని చంద్రబాబు పేర్కొన్నారు. 1984-85 నుంచి 1999 వరకు చంద్రబాబు పార్టీ కార్యకర్తల మధ్యే నలిగారు. అప్పట్లో ఆయన మాటంటే కార్యకర్తలకు, నాయకులకు ఒక నమ్మకం. ఎప్పుడైతే ముఖ్యమంత్రి అయ్యారో ఆ రోజు నుంచి కార్యకర్తలకు ఆయనకు మధ్య దూరం పెరిగింది. విజనరీ ముఖ్యమంత్రిగా అంతర్జాతీయ స్థాయి వరకు ఆయనకు గుర్తింపు పెరిగింది కానీ, అంతేస్థాయిలో సామాన్య కార్యకర్తలతో ఆయనకు దూరం పెరిగింది. దీనివల్ల రాజకీయంగా ఆయనకు జరగాల్సిన నష్టం జరగుతూనే వచ్చింది. ఇన్నాళ్లకు ఆయన ఈ విషయాన్ని గుర్తించారు. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం పార్టీకి మంచి చేస్తుందని, ఆ పార్టీ సీనియర్లు నమ్ముతున్నారు.



ప్రజలకు అభివాదం చేస్తూ..

● మరోవైపు కాలనీలో సుస్మిత అనే గురిజన యువతి ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను సీఎం చంద్రబాబు అందజేశారు. సుస్మిత తల్లిదండ్రులు అంకోజి, సుమ, సోదరుడితో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. సుస్మిత కుమార్తె చైత్రికతో కరచాలనం ఇవ్వడంతో వాళ్ల సంతోషానికి అవధులు లేవు.

● ఆ తర్వాత ప్రజావేదికపై మార్గదర్శి, బంగారు కుటుంబాలను అనుసంధానం సందర్భంగా జ్ఞానమ్మ కుటుంబసభ్యులతో సీఎం మాట్లాడిన, మాట్లాడించిన తీరు హర్షదాయకం. జ్ఞానమ్మ చిన్న కుమార్తెను ముఖ్యమంత్రి తన చేతులతో ఎత్తుకోవడం అబ్బురపరిచింది.

● నెల్లూరుపాళెం వద్ద ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ ఎదుట నిర్మాణంలో ఉన్న ఓ కల్యాణమండపం వద్దకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. అక్కడ పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వాళ్ల ఎదుర్కొంటున్న సమస్యలను సామధానంగా విన్నారు. సెంట్రింగ్ పనులను పరిశీలించడం, పార తీసుకుని తట్టలకు కంకర ఎత్తడం కార్మికుల్లో సంతోషం నింపింది.

- నెల్లూరు/ఆత్మకూరు, (ఆంధ్రజ్యోతి)





నెల్లూరుపాళెం వద్ద ఓ కల్యాణమండపం వద్ద రోజువారి కూలీలతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

గిరిజనుల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తూ..



జ్ఞానమ్మ కుటుంబంతో..



టీడీపీ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు



మర్రిపాడు మండలానికి చెందిన జ్ఞానమ్మతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు

మీ గౌరవం కాపాడుతా!

టీడీపీ కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు

మీరూ కష్టపడి పని చేయండి!

పాత, కొత్తవారితో కలిసి పని చేయండి

ఆత్మకూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): 'గ్రామాల్లో మీ గౌరవం కాపాడుతా. మీరు గుర్తించిన ప్రజాసమస్యలను పరిష్కరిస్తా. ప్రజలు మీ నాయకత్వాన్ని గుర్తించేలా, గౌరవించేలా చేసే బాధ్యత నాది. మీరు పార్టీ కోసం కష్టపడండి. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించండి. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారితో కలిసి పని చేయండి. టీడీపీలో వర్గాలకు తావులేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేను వాటిని ఎంకరేజ్ చేయను.' అని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆత్మకూరు నియోజకవర్గ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆత్మకూరు పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం ఆయన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. సభ్యత్వ నమోదులో బాగా పనిచేసిన క్లస్టర్ ఇన్‌చార్జులను పేరుపేరున అభినందించారు. సహచర కార్యకర్తల కరతాళ ధ్వనుల ద్వారా వారిలో కొత్త ఉత్సాహం నింపారు. కార్యకర్తల కోసం తెలుగుదేశం పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబు వివరించారు. కార్యకర్తలకు ప్రమాద బీమా కింద రూ. 5 లక్షలు అందిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ టీడీపీ అంటూ వివరించారు. కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో ఇచ్చినంత విలువ, గౌరవం మరే పార్టీలోనూ ఉండవని స్పష్టం చేశారు. కార్యకర్తలందరూ న్యూ ట్రబుల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, దాని ద్వారా మీ ఆరోగ్యాన్ని కూడా నేరుగా పర్యవేక్షించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 4 లక్షల మందికిపైగాతః యాప్‌ను వినియోగిస్తున్నట్లు చెప్పారు. పార్టీలో ఇంకా పాత కొత్త భేదాలు కనిపిస్తున్నాయని, అందరినీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని చంద్రబాబు సూచించారు. ప్రజా సర్వేలో కూటమి ప్రభుత్వం పనితీరుపైన, సంక్షేమ పథకాల పైన 79 శాతం సంతృప్తి వ్యక్తం అవుతోందని, సోషల్‌మీడియా వాడుకలో నియోజకవర్గం ఇంకొంత మెరుగుపడాలని సూచించారు.

నెల్లూరు అభివృద్ధికి నాదీ బాధ్యత!

త్వరలో ఎయిర్‌పోర్టు పనులు

ఆత్మకూరులో ఇంజనీరింగ్ కాలేజీ

సోమశిల జలాలతో దప్పిక తీరుస్తాం

ప్రజావేదికలో సీఎం చంద్రబాబు

నెల్లూరు, మే 1 (ఆంధ్రజ్యోతి) : 'తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లాకు చాలా చేసింది. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీ రామారావు. కండలేరు ప్రాజెక్టును నిర్మించింది కూడా ఆయనే. గత ఎన్నికల్లో పదికి పది స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి నా బాధ్యత' అని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గురువారం ఆత్మకూరులో పర్యటించిన సందర్భంగా ప్రజా వేదికపై పలు హామీలు ఇచ్చారు. రామాయపట్నంలో రూ.95 వేల కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ పరిశ్రమ ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. త్వరలోనే దగదర్తి విమానాశ్రయం పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రెండు పోర్టులు, ఒక ఎయిర్ పోర్టు, జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, నీటి వనరులతో నెల్లూరు జిల్లా అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ అవకాశాలను యువత అందింపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. క్రిస్ సిటీ పనులు వేగంగా జరుగుతున్నాయని, శ్రీసిటీలో రూ.5 వేల కోట్లతో ఎల్‌జీ పరిశ్రమ వస్తోందని వెల్లడించారు. దీనిద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. సోమశిల నీటిని ఆత్మకూరుకు తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటామని స్పష్టం చేశారు. నారంపేటలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఉందని, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటైతే ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయని పేర్కొన్నారు.





ప్రజావేదికలో జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, వేదికపై మంత్రులు ఆనం, ఫరూక్, భరత్, ఎంపీ వేమిరెడ్డి, కలెక్టర్ ఆనంద్ తదితరులు



నెల్లూరు నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు, కార్మికులు

ఎరజెండ.. ఎరజెండ ఎన్నియల్లో...

ఘనంగా మేడే

కార్మిక దినోత్సవం మే డేను గురువారం జిల్లా వ్యాప్తంగా శ్రామికులు ఘనంగా జరుపుకున్నారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రదర్శనలు, జెండా ఆవిష్కరణలు జరిగాయి. కార్మికుల హక్కుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును నాయకులు ఎండగట్టారు. కార్మిక హక్కుల పరిరక్షణకు మరిన్ని పోరాటాలు సాగిస్తామని ప్రకటించారు.

వివరాలు లోపలి పేజీల్లో...



8 నుంచి కోనలో బ్రహ్మోత్సవాలు

● 14 వరకు నిర్వహణ
● ఏర్పాట్లలో అధికారులు
● ఇప్పటికే అధికారులతో సమీక్ష

రాపూరు, (ఆంధ్రజ్యోతి) : పెంచల కోనలో శ్రీవారి బ్రహ్మోవాలు ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయ ఉత్సవ కమిటీ ఏర్పాటు కాగా, చేయాల్సిన పనులపై ఇటీవల నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూష అధికారుల దిశానిర్దేశం చేశారు.

ఈ నెల 8న గోనెపల్లి నుంచి కోనకు ఉత్సవ మూర్తుల రాక, అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవం, 9న తిరుచ్చి ఉత్సవం, ధ్వజారోహణ, శేష వాహన సేవ జరుగుతంది. 10న హంస వాహనం, స్వర్ణ హనుమంత సేవ, 11న సింహ వాహనం, నృసింహ జయంతి, స్వర్ణ గరుడసేవ జరుగుతుంది. 12న శ్రీవారి కల్యాణం, రథోత్సవం, గజ వాహనంపై స్వామి వారి విహరిస్తారు. 13న వసంతోత్సవం, చక్రస్నానం, తెప్పోత్సవం, అశ్వావాహనసేవ, ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయి. 4న గోనుపల్లిలో స్వామివారికి గ్రామోత్సవం ఉంటుంది.

ఆత్మకూరు చరిత్రలో నిలిచే రోజిది!

• అభివృద్ధికి ఆశీస్సులు అందించండి : మంత్రి ఆనం



"ఆత్మకూరు నియోజకవర్గ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజిది. ఒకప్పుడు నారంపేట వద్దకు ఒక పరిశ్రమ వస్తే గత ప్రభుత్వం దారి మళ్లించింది. అలాంటిది నారంపేట ఎంఎస్ ఎంఈ పార్కులో ఏకంగా 300 పరిశ్రమలు పెట్టాలన్నదే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆత్మకూరుకు వచ్చి పార్కులను ప్రారంభించారు. అదీ... విజన్ ఉన్న నాయకుడి పనితీరుకు నిదర్శనం" అని దేవదాయ శాఖ ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారంపేట ఎంఎస్ఎంఈ పార్కు వద్ద పైలాన్‌ను ఆవిష్కరించిన అనంతరం ప్రజావేదిక నుంచి మంత్రి ఆనం మాట్లాడారు. ఈ ప్రాంత యువత సాంకేతిక విద్య కోసం విక్రమ సింహపురి ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, అందుకు సహకరించాలని విన్నవించారు. ఆత్మకూరు అభివృద్ధికి తమ అభ్యర్థనలపై సానుకూలంగా స్పందించాలని సీఎంను కోరారు. సీఎం స్పందిస్తూ రామనారాయణరెడ్డి కోరిక మేరకు ఆత్మకూరుకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సోమశిల నుంచి మెట్టప్రాంతాలకు నీళ్లు ఇచ్చే బాధ్యతను తీసుకుంటున్నానని వెల్లడించారు.

బాబు విజన్ ఉన్న నాయకుడు



ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడు. హైదరాబాద్‌ను అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత ఒక బ్రాండ్ ఉన్న చంద్రబాబుకే దక్కుతుంది. చంద్రబాబు సారథ్యంలో అమరావతి వరల్డ్‌క్లాస్ కాపిటల్‌గా రూపుదిద్దుకుంటుంది. రూ.లక్ష కోట్లతో బీపీసీఎల్ కంపెనీ, ఇండోసోల్, దగదర్తి ఎయిర్‌పోర్టు ఏర్పాటుతో రానున్న రోజుల్లో నెల్లూరు జిల్లా నెంబర్‌వన్‌గా మారుతుంది. ఇవన్నీ పరిపాలన దక్షత, అనుభవం ఉన్న చంద్రబాబుకే సాధ్యం.

- వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, నెల్లూరు ఎంపీ

పారిశ్రామిక అభివృద్ధికి కీలక అడుగు

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కీలక అడుగు పడింది. ఇందుకు ఆత్మకూరు నుంచే సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉంది. రాష్ట్రంలో సుమారు 1500 ఎకరాల్లో రూ.600 కోట్లతో పీపార్కులను అభివృద్ధి చేయనున్నాం.

- కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర మంత్రి

రాష్ట్రానికి మౌంట్ ఎవరెస్ట్ చంద్రబాబు



చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి మౌంట్ ఎవరెస్ట్. ఆయన్ను చూసే ఎంతోమంది పారిశ్రామిక వేత్తలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. సుమారు 10 నెలల కాలంలో రూ.8.50 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం చంద్రబాబుకు ఉన్న విజనరీ, బ్రాండ్ వల్లే సాధ్యమైంది. సీఎం స్ఫూర్తితో రాష్ట్రంలో అన్నీ పార్కులను ఏపీఐఐసీ ద్వారా శరవేగంగా అభివృద్ధి చేస్తాము.

- టీజీ భరత్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి

చంద్రబాబు పర్యటన విజయవంతం

• ఘనస్వాగతం పలికిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు



టెన్త్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు

ఆత్మకూరు, మే 1 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆత్మకూరు పర్యటన విజయవంతమైంది. పట్టణంలోని బీసీ గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు గురువారం మధ్యాహ్నం 12.09 గంటలకు సీఎం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, వాసంశెట్టి సుభాష్, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జేసీ కే. కార్తీక్, పలువురు ప్రజాప్రతినిధులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎస్టీ కాలనీలో పేదలకు పింఛన్లు పంపిణీ చేశారు.

• ఆ కుటుంబానికి భరోసా..

గిరిజనకాలనీలో మంత్రి ఆనంతో కలిసి సీఎం చంద్రబాబు సుస్మిత అనే యువతి ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛను అందజేశారు. ఇంట్లోనే కూర్చొని సుస్మిత తల్లిదండ్రులు అంకోజీ, సుమ, సోదరుడి మాట్లాడారు. భర్తను కోల్పోయిన సుస్మితకు డీఎస్సీ కోచింగ్ ఇప్పించాలని, ఐటీఐ చదివిన ఆమె తమ్ముడికి డ్రోన్ ఇప్పించి ఉపాధి కల్పించాలని, సుస్మిత కుమార్తె చైత్రికను గురుకుల పాఠశాలలో చదివించే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టరును సీఎం ఆదేశించారు.

• పైలాన్ ఆవిష్కరణ

అనంతరం నారంపేట ఎంఎస్ఎంఈ పార్కుకు వెళ్లి పైలాన్‌ను ఆవిష్కరించి సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికకు చేరుకున్నారు. అక్కడ ముందుగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చేసిన 11 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవం, 39 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఆత్మకూరులో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉందనీ, ఇక్కడ పరిశ్రమలు వస్తే భూముల విలువ పెరుగుతుందన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో అన్నీ వసతులు కల్పిస్తామని, పారిశ్రామికవేత్తలు నేరుగా వచ్చి పరిశ్రమలు స్థాపించుకునేలా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

• పేదలను దత్తత తీసుకోవాలి

తదుపరి పీ-4లో భాగంగా మార్గదర్శి, బంగారు కుటుంబాలను అనుసంధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థికంగా స్థిరపడినవారు, విదేశాల్లో ఉన్న వారు పేదవారిని దత్తత తీసుకుని అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు. పేదరికం లేని సమాజాన్ని రూపకల్పన చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం గిరిజన కుటుంబాన్ని వేదికపైకి పిలిచి వారి బాధలు, కష్టాలు తెలుసుకున్నారు. దత్తత తీసుకునే వ్యక్తితో వేదికపై నుంచే భరోసా కల్పించేలా మాట్లాడారు.

• పలువురికి సన్మానం

అనంతరం ఆయన పారిశ్రామికవేత్తలను, మార్గదర్శి, బంగారు కుటుంబాలు కార్యక్రమ భాగస్వాములను, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. అక్కడ నుంచి సీఎం టిడ్కో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు వెళ్లి పార్టీ శ్రేణులతో మాట్లాడారు. సాయంత్రం 5.15గంటలకు బీసీ గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి విజయవాడకు బయలుదేరారు. మంత్రులు, అధికారులు, సీఎంకు వీడ్కోలు పలికారు. కొమ్మిలక్ష్మయ్య నాయుడు, చెంచలబాబు, గిరినాయుడు, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎంపీ వేమిరెడ్డి



యువకుడితో మాట్లాడిన అనంతరం కలెక్టర్ ఆనంద్‌కు ఆదేశాలిస్తున్న సీఎం చంద్రబాబు

ప్రతి విద్యార్థి దేశభక్తి అలవర్చుకోవాలి

• లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే

వెంకటాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి దేశభక్తి అలవర్చుకోవాలని ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే పిలుపునిచ్చారు. మండలంలోని చవటపాళెం పంచాయతీ సరస్వతి నగర్ వద్ద ఉన్న అక్షర విద్యాలయంలో గురువారం జరిగిన ఎన్‌సీసీ శిబిరంలో పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా గన్ ఫైరింగ్, డ్రిల్, ఆరోగ్యం, యోగా, ధ్యానం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు గుండాల నరేంద్రబాబు, మల్లికార్జున్‌రెడ్డి, మస్తానయ్య, కొండారెడ్డి, విద్యాసాగర్, అరోరా, సాయి శంకరి తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ విద్యార్థులకు గన్ ఫైరింగ్‌లో శిక్షణ ఇస్తున్న అధికారులు

బాలికల భవితకు 'కిశోరి వికాసం'

నేటి నుంచి జూన్ 10 వరకు వివిధ కార్యక్రమాలు

• 12 అంశాలపై ఆడపిల్లలకు అవగాహన

• వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా రూపకల్పన

నెల్లూరు (హరనాథపురం) మే 1 (ఆంధ్రజ్యోతి): బాలికల భవితకు కిశోరి వికాసం అనే కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుంది. ఎన్నో కలలతో, మనసులో మరెన్నో సందేహాలతో ఎదుగుతున్నవారు బాలికలు. 12 నుంచి 18 ఏళ్ల వయసు కలిగిన పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదిలాంటివారు. వారిలో శారీరక, మానసిక మార్పులతో కూడిన ఈదశ వారిని అనేక ఒత్తిళ్లకు గురిచేస్తోంది. సరైనదిశలో వారికి మార్గదర్శనం లభించకపోతే తప్పుడు మార్గాల్లోకి వెళ్లే అవకాశం ఉంది.

• సాంకేతిక యుగంలోనూ ఒత్తిళ్లు

స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్ వల్ల పిల్లలు వాస్తవ జీవితం నుంచి దూరమవుతున్నారు. ఫలితంగా ఒంటరితనంతో పాటు డిప్రెషన్, ఆత్మహత్య భావనలు వారిలో పెరుగుతున్నాయి. ఇటీవల వెల్ల డించిన నిమ్హాన్స్ అధ్యయనం ప్రకారం బాలికల్లో మానసిక, ఆరోగ్య సమస్యలు 20 శాతానికిపైగా ఉన్నట్లు వెల్లడైంది. ఆహార అలవాట్లు మార డం, జంక్‌ఫుడ్ తినడం వల్ల పోషకాహార లోపాలు పెరుగుతున్నాయి. హిమోగ్లోబిన్ తక్కువ కావడం వల్ల రక్తహీనత పెరి గిన బరువు తగ్గడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయి.

• బాలికలే లక్ష్యంగా మోసాలు

ఇటీవల బాలికలే లక్ష్యంగా మోసాలు అధికమయ్యాయి. ముఖ్యంగా ప్రేమపేరుతో కొందరు వారిని వంచనకు గురిచేస్తున్నారు. రాజీ పేరుతో బాల్య వివాహాలు జరిపిస్తున్నారు. బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కిశోరి వికాసం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. విద్య, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత, తదితర 12 అంశాలపై 12రోజుల్లో అవగాహన కల్పించేందుకు 'కిశోరీ వికాసం - వేసవి శిక్షణ కార్యక్రమాలు' పేరుతో ప్రణాళికను రూపొందించింది. శుక్రవారం నుంచి ఈ కార్యక్రమాలు జిల్లాలో ప్రారంభమవుతాయి.



కిశోరి బాలికలు

• గ్రూపులుగా విభజన

నెల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 350 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. శుక్రవారం నుంచి జూన్ 10వతేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 12 నుంచి 18 ఏళ్లలోపు ఉన్న బాలికలను, అలాగే బడి మానేసిన పిల్లలను గుర్తిస్తారు. వారిని 10 నుంచి 20 మంది ఉండేలా గ్రూపులుగా విభజిస్తారు. ప్రణాళికలో నిర్దేశించిన విధంగా ఈ గ్రూపులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణలో జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఈ బాధ్యతలను గామ,వార్డు సచివాలయాల సిబ్బందికి అప్పగించారు. మహిళా పోలీస్ కన్వీనర్‌గా, డబ్ల్యూసీడీగా అంగన్‌వాడీ టీచర్, వైద్యంలో ఎంపీహెచ్‌వో, ఏఎన్ఎంలు కీలకంగా ఉంటారు. సభ్యులుగా గ్రామ, వార్డు, సచివాలయాల అడ్మిన్ కార్యదర్శి, వీఆర్‌వో, డీఆర్‌డీఏ, మెప్మా, విద్య, పోలీసు, ఇంటర్ బోర్డు, ఎస్ఎస్ఏ, స్కిల్‌డెవలప్ మెంట్‌ల శాఖల సిబ్బంది వ్యవహరిస్తారు.

• కార్యక్రమాలు ఇలా..

మే 2న బాలికల సమష్టి పరిచయం, మే 6న రుతుక్రమ పరిశుభ్రత, నిర్వహణ, లైంగిక విద్య, 9న బాల్య వివాహం, పునరుత్పత్తి, ఆరోగ్యం, 13న బాలల హక్కులు, రక్షణ పోక్సో చట్టం, 16న కౌమారదశలో ఐరన్‌లోపం, రక్తహీనత, 20న లింగఅసమానతలు, 23న విద్య, కెరీర్ మార్గ దర్శకత్వం, నైపుణ్యాల ప్రాముఖ్యం, జూన్ 2న సైబర్ మోసాలు, ఆన్ లైన్ భద్రత, సమస్యలు, జూన్ 3న ఆర్థిక నిర్వహణ, 3న కౌమార బాలికల నాయకత్వం సాధికారత, 6న శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటలు ప్రాముఖ్యం, 10న బాల్య వివాహంతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. వేసవి సెలవులను వినియోగించుకునేలా ఈ కార్యక్రమాలను రూపొందించారు.

బాలికలకు అవగాహన కల్పిస్తాం



కిశోరి వికాసం కార్యక్రమంలో బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పిస్తాం. 12 అంశాలపై 12రోజుల్లో అవగాహన కల్పించి, వారు ఆయా అంశాల్లో సమర్థంగా ఉండేలా చేస్తాం.

- లక్ష్మీదేవి, అర్బన్ సీడీపీవో

కిశోరి వికాసంపై అవగాహన

ముత్తుకూరు/వెంకటాచలం : కిశోరి వికాసంపై ఏఎన్ఎంలకు, ఆశా వర్కర్లు, వీవోఏలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ముత్తుకూరు, వెంకటాచలంలలో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ముత్తుకూరులోని వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో నాగమణి మాట్లాడారు. వెంకటాచలం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎమ్పీడీవో కల్పన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో విజయ, ఎంఈవో శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాకుటూరులో వ్యక్తి ఆత్మహత్య

వెంకటాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాకుటూరు వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సుమారు 40 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి కాకుటూరు పరిధిలో జైన్ దేవాలయం ఎదురుగా ఉన్న పాత బిల్డింగ్ వద్ద నడవలేని స్థితిలో కూర్చొని ఉండేవాడు. అయితే ఆ వ్యక్తి బిల్డింగ్‌పైన ఉన్న పిల్లర్ కమ్మికి గుడ్డలతో ఉరివేసుకుని మృతిచెందాడు. స్థానికులు గురువారం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఫిషరీస్ వర్సటీలో సమస్యలపై అధ్యయనం

• కాంట్రాక్ట్ కార్మికులతో మాటామంతీ • విద్యార్థులతోనూ సమావేశం

ముత్తుకూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): ముత్తుకూరులోని ఏపీ ఫిషరీస్ యూనివర్సిటీలో సమస్యలపై అధ్యయనం చేసేందుకు విజయవాడకు చెందిన ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం ఓఎస్‌డీ డాక్టర్ టీ.సుగుణ గురువారం ఉదయం ఇక్కడికి వచ్చారు. మధ్యాహ్నం వరకు ఆమె విశ్వవిద్యాలయంలో క్షేత్రస్థాయి పరిపాలన పరమైన అంశాలపైన, సమస్యలపైనా ఆరా తీశారు. యూనివర్సిటీ పరిధిలో ఉన్న తిరుమలమ్మపాలెం, ఎగువ మిట్ట, ముత్తుకూరులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో చర్చించారు. కార్మికులు చేస్తున్న పని, ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు సక్రమంగా అందుతున్నా యా.. లేదా, పెండింగ్ ఏమైనా ఉందా.. కళాశాల అధికారులు సహకారం ఏమిటీ.. అనే అంశాలపై మాట్లాడారు. పనిచేస్తున్న కార్మికులకు జీతానికి తగినట్లుగా పని ఉందా లేదా... అనే విషయం కూడా ఆరా తీశారు. తమకు వేతనాలు నెలవారీగా చెల్లింపులు లేవని కార్మికులు వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ఇబ్బందుల కారణంగా వేతనాలు చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. పనిచేస్తున్న వారిలో ఐదుగురికి తగిన పనిలేదని, వారిని ఇతర ప్రాంతాల్లో ఉపయోగిస్తామన్నారు. అనంతరం ఆమె పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులతో సమావేశమయ్యారు. యూనివర్సిటీలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు తెల్లకాగితాలపై సంతకాలు చేయించుకుంటున్నారని, ఆ కాగితంలో సారాంశం ఏమీ లేకుండా ఉంటుందని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆ విద్యార్థులతో ప్రత్యేకంగా చర్చించారు. సమస్యలపైన ఒప్పంద కార్మికులు, విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఓఎస్డీ సుగుణ

ఎల్‌టీల మెరిట్ జాబితా

నెల్లూరు (వైద్యం), మే 1 (ఆంధ్రజ్యోతి) : వైద్య ఆరోగ్యశాఖలో ల్యాబ్ టెక్నీషియన్లకు సంబంధించి మెరిట్ జాబితా అందుబాటులో ఉంచినట్టు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబితాపై అభ్యంతరాలుంటే ఈ నెల 8వ తేదీలోపు రాతపూర్వకంగా తెలియచేయాలని కోరారు.



జీ.అయ్యవారిపల్లిలో పిడుగుపాటుకు దగ్ధమవుతున్న తాటిచెట్లు

మెట్టలో వర్ష బీభత్సం

• పిడుగుపడి తాటిచెట్లు దగ్ధం

• గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

ఉదయగిరి, దుత్తలూరు మండలాల్లో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ వేడితో అల్లాడిన ప్రజలు సాయంత్రం వర్షం కురవడంతో ఉపశమనం పొందారు. వర్షానికి ముందు బలంగా ఈదురు గాలులు వీయడంతో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు నేలకొరిగాయి. ఉదయగిరి మండలం జీ.అయ్యవారిపల్లి సమీపంలోని తాటిచెట్లపై పిడుగుపడి దగ్ధమయ్యాయి. ఈదురుగాలులతో ఉద్యాన పంటలకు నష్టం కలిగిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కాగా వరికుంటపాడు మండలంలో మధ్యాహ్నం నుంచి వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఈదురుగాలులు, వర్షంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాల్లో కరెంటులేక నివాసాల్లోని ప్రజలు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

-ఉదయగిరి/వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), (ఆంధ్రజ్యోతి)

పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జుల పదవీ కాలం పొడిగింపు

నెల్లూరు (హరనాథపురం), మే 1 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జుల పదవీ కాలాన్ని మరో ఆరు మాసాలు పొడిగిస్తూ ప్రభుత్వ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీ రాజశేఖర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా లోని వలేటివారిపాలెం, కొట్టాలపల్లి, గుండా లమ్మపాలెం, పొదలకూరు, మామిడిపూడి తదితర పీఏసీఎస్‌ల స్పెషల్ పర్సన్ ఇన్‌చార్జుల పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించారు. శుక్రవారం నుంచి ఆక్టోబరు 30వ తేదీ వరకు వారు అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జులుగా కొనసాగుతారు.

రైలు కిందపడి మహిళ మృతి

నెల్లూరు (క్రైం) నెల్లూరులోని సౌత్ రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం సాయంత్రం రైలు కింద పడి గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. మృతదేహంపై బ్లాక్ అండ్ వైట్ డిజైన్ టాప్, బ్లాక్ కలర్ నైట్ ప్యాంట్ ఉన్నాయి. రైల్వే ఎస్ఐ ఎన్ హరిచందన ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిమాన్విత క్షేత్రం పెంచలకోన

• 8 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

• ఏర్పాట్లలో అధికారులు • ఉత్సవాల పోస్టరు ఆవిష్కరణ

రాపూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): చుట్టూ దట్టమైన అటవీ ప్రాంతం... కొండలు, సెలయేళ్లు... ఎటూ చూసినా ఆహ్లాదకర వాతావరణం... వాటి మధ్యలో లక్ష్మీనరసింహుడి ఆలయం. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెంచలకోనలోనే నృసింహుడు, చెంచులక్ష్మీదేవి ఏకశిలలో స్వయంభువుగా వెలిశారు. అందుకే ఈ స్వామికి పెనుశిల నరసింహస్వామి అని పేరు వచ్చింది. నెల్లూరుకు 80 కిలోమీటర్ల దూరంలో సముద్ర మట్టానికి మూడువేల కిలోమీటర్ల ఎత్తులో ఈ క్షేత్రం ఉంది. పెనుశిలకోన కాలక్రమేణా పెంచల కోనగా మారింది. ఈ క్షేత్రానికి 1809లో హంటన్‌దొర 200 ఎకరాల అటవీ ప్రాంతాన్ని కానుకగా ఇచ్చినట్లు రికార్డులు ఉన్నాయి.

• వివిధ నామధేయాలు

పెంచలకోనలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామిని పెంచలస్వామి, పెనుశిల స్వామి, నరసింహ స్వామి, లక్ష్మీ నరసింహస్వామి, చత్రవట నరసింహుడు, కొండి కాసులవాడు... అంటూ వివిధ పేర్లతో భక్తులు పిలుస్తారు.

• క్షేత్ర విశేషాలు

తిరుమల నుంచి శ్రీశైలం వరకు ఉన్న పర్వతశ్రేణి మధ్య భాగంలో పెం చలకోన కొండలు ఉన్నాయి. ఇక్కడి కొండ రెక్కలు విప్పినట్లుగా గరుడపక్షి ఆకారంలో ఉంటుంది. ఈ క్షేత్రంలోని గర్భగుడిని ఎప్పుడు... ఎవరు నిర్మించారో ఆధారాలు లేవు. సుమారు 800 ఏళ్ల క్రితం నిర్మించినట్టు స్థానికులు చెబుతారు. కొండమీద నుంచి కోనకు చేరుకునే వరకు ఏడు నీటి గుండాలు ఉన్నాయి. వీటినే సప్తతీర్థాలు అంటారు. వీటిల్లో స్నానమాచరిస్తే అన్నీ దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.

• కణ్వమహర్షి తపస్సు

ఈక్షేత్రంలో కణ్వమహర్షి తపస్సు చేశారని, అందువల్లే ఇక్కడ నదికి కణ్వనది అని పేరు వచ్చినట్టు పురాణగాథ. అనంతరం ఈ నది కండ్లేరు, కండలేరుగా మారినట్టు స్థానికులు తెలిపారు. కండలేరు వద్ద జలాశయం నిర్మించారు. ఈ జలాశయం ద్వారా నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు తాగు, సాగునీటితోపాటు చెన్నై ప్రజలకు తాగునీటిని అందిస్తున్నది.

• గొల్లబోయికి తొలిదర్శనం

పెనుశిల లక్ష్మీనరసింహస్వామి గ్రామానికి వచ్చిన తొలిసారి గొర్రెలకాపరికి గొల్లబోయిగా స్వామివారు దర్శనమిచ్చారు. అందుకనే ఏటా జరిగే బ్రహ్మోత్సవాల్లో కోనకు బయలుదేరే స్వామివారికి గ్రామ సమీపంలోని గొల్ల బోయిని ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. వారంరోజులు గోనుపల్లిలో మాంసాహారం భుజించకుండా గ్రామస్థులు ఎంతో నిష్ఠతో ఉంటారు. కాగా బ్రహ్మోత్సవాల సందర్భంగా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.



బ్రహ్మోత్సవాల పోస్టరును ఆవిష్కరిస్తున్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తదితరులు

• పోస్టరు ఆవిష్కరణ

కోన ఆలయంలో ఈనెల 8 నుంచి 14 వరకు జరిగే లక్ష్మీ నరసింహుడి బ్రహ్మోత్సవాల పోస్టరును గురువారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవా లను విజయవంతంగా నిర్వహించాలని, ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ పీ. శ్రీనివాసులు రెడ్డి, ప్రధాన అర్చకులు జీ. సీతారామయ్య స్వామి, కమిటీ సభ్యులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

హోరాహోరీగా సాఫ్ట్‌బాల్ పోటీలు

వెంకటాచలం, మే 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయ స్థాయి అఖిల భారత అంతర యూని వర్సిటీల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు రెండవరోజైన గురువారం హోరా హోరీగా సాగాయి. ఉదయం 6.30 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ పోటీలను నిర్వహించారు. 19 మ్యాచ్‌లు జరిగాయి. వీఎస్‌యూ వీసీ ప్రొఫె సర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత పర్యవేక్షించారు.



క్యాంప్ ఫైర్‌లో నృత్యం చేస్తున్న క్రీడాకారులు

ఉత్సాహంగా క్యాంప్ ఫైర్

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ పోటీలలో భాగంగా వర్సిటీ క్రీడా ప్రాంగణంలో గురువారం రాత్రి క్యాంప్ ఫైర్ వేడుక వర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో కనులవిందుగా సాగింది. దేశవ్యాప్తంగా సాఫ్ట్‌బాల్ టోర్నమెం ట్‌కు విచ్చేసిన పలు యూనివర్సిటీల క్రీడాకారు లు క్యాంప్ ఫైర్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడాకారులు చేసిన నృత్యాలు అలరించాయి.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	117
స్కిన్ చికెన్	212
స్కిన్‌లెస్	232

కోడిగుడ్ల ధర (100): 445

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9059
వెండి కిలో ధర	రూ. 96.500
వెండి ఒక గ్రాము	రూ.99.50

నర్సింగ్ వృత్తి సేవాభావంతో చేపట్టాలి

కందుకూరు, మే 1(ఆంధ్రజ్యోతి): నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఈ వృత్తిని ఎంచుకునే ప్రతిఒక్కరూ సేవాభావంతో ముందుకుసాగాలని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కె.విజయ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉన్న సరోజినీదేవి నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ కోర్సు మొదటి సంవత్సరం ప్రారంభం సందర్భంగా గురువారం నిర్వహించిన జ్యోతిప్రజ్వలన కార్యక్రమంలో విజయ్‌శ్రీనివాస్, కె.ఇంద్రాదేవి దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

'బాపట్ల' పరిశీలకుడిగా ఎమ్మెల్సీ తూమాటి

కందుకూరు, మే 1(ఆంధ్రజ్యోతి): వైసీపీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకుడిగా ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు నియమితులయ్యారు. కందుకూరు నియోజకవర్గానికి చెందిన మాధవరావుకు బాపట్ల పార్లమెంటు పరిశీలకుని బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి నిర్ణయం తీసుకోవడంతో గురువారం ఆయన తాడేపల్లిలో జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయ ఏవో మృతి

బిట్రగుంట, మే 1(ఆంధ్రజ్యోతి): బోగోలు ఎంపీడీవో కార్యాలయంలో పరిపాలనాధికారిగా పని చేస్తున్న రేవూరు గోవిందరావు (53) గురువారం మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన మృతికి కార్యాలయ సిబ్బంది, స్థానికులు సంతాపం తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన స్వగ్రామమైన అల్లూరులో అంత్యక్రియలు జరుగనున్నాయి.

బిట్రగుంటలో సంబరాలు

బిట్రగుంట, మే 1(ఆంధ్రజ్యోతి): బిట్రగుంట రైల్వే స్టేషన్లో ఎత్తివేసిన రిజర్వేషన్ కౌంటర్ పునఃప్రాంభం కానుండడంతో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవిందరాజులు, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్.నూరుద్దీన్‌ల ఆధ్వర్యంలో గురువారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక రైల్వే అధికారులకు, సిబ్బందికి మిఠాయి పంపిణీ చేశారు.

విద్యార్థులకు వేసవి శిక్షణ

ఉలవపాడు, మే 1(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని గ్రంథపాలకుడు డీ కోటేశ్వరరావు చెప్పారు. గురువారం ఉలవపాడులోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించారు. విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు.

బోగోలులో ఉరుములు, మెరుపులు

బిట్రగుంట, మే 1(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలంలో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో ఆకాశం మేఘావృతమై వాతావరణం చల్లగా మారింది. ఉదయం నుంచి వేసవి విష్ణోగ్రత తీవ్రంగా ఉండగా ఒక్కసారిగా మార్పు రావడం, చల్లగాలులు వీచడంతో ప్రజలు సేదతీరారు.



కావలిటౌన్ : మేడే వేడుకల్లో టీఎన్‌టీయూసీ కార్మికులతో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కందుకూరు : కార్మిక జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు



కావలి : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

నాడు నేనూ వ్యవసాయ కార్మికుడినే..

● మేడే వేడుకల్లో ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి

కావలిటౌన్, మే 1(ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు తానూ వ్యవసాయ కార్మికుడిగా కష్టపడి పనిచేసుకుంటూ అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే స్థాయికి చేరుకున్నానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గుర్తు చేసుకున్నారు. మేడే సందర్భంగా గురువారం వాడవాడలా ఎర్ర జెండా రెపరెపలాడింది. టీఎన్‌టీయుసీ, భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఎర్ర జెండా ఎగురవేశారు. లతా థియేటర్ వద్ద భవన నిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులందరూ గ్రూపులుగా ఏర్పడి ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. తాను కార్మికులకు కాపుకాసే కార్మికుడిగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, హరిబాబు, అమ రా వేదగిరి, పోట్లూరి శ్రీనివాసులు, శానం హరి తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ డిపో వద్ద టీఎన్‌టీయుసీ అధ్యక్ష కార్యదర్శులు శాంతి, మహేంద్రల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబునాయుడు, తటవర్తి వాసు, తిరివీధి ప్రసాద్, దేవ, సూరి పాల్గొన్నారు.

● సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ట్రంకురోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు రెహెనా బేగం ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గౌరవాధ్యక్షుడు పెంచలయ్య, కార్యదర్శి కృష్ణమోహన్, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

● ఆటో యూనియన్లు ఆయా కూడళ్లలో జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

● టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా రైతు బజారు వద్ద గుడ్డ సంచులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, నాయకులు పెంచలయ్య, వేణు, జమీర్, హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఘనీబాషా తదితరులు పాల్గొన్నారు.

కావలి : మేడే సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మిక జెండాను రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లి అంకయ్యలతో కలసి ఏఐటీయూసీ జిల్లా జాయింట్ సెక్రటరీ రాజగోపాల్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు తన్నీరు, వెంకటేష్, ఆదినారాయణ, వై.రవి, దమ్ము దర్గాబాబు, పద్మావతి పాల్గొన్నారు.

● కావలి డివిజన్ బైక్‌మెకానిక్‌ల అసోసియేషన్ ఆధ్వర్యంలో బైక్ మెకానిక్‌లు పట్టణంలో మోటారుసైకిల్ ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ నాయకులు రఫీ, బాబుల ఆధ్వర్యంలో జరిగిన ఈర్యాలీ కావలిపట్టణ జెండా చెట్టు వద్ద నుంచి ముసునూరు టీచర్స్‌కాలనీ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అన్వర్ బాషా మాట్లాడారు.

కందుకూరు : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భగా కందుకూరులో సీపీఐ, ఏఐటీయూసీ, సీపీఎం, సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ కార్యాలయంలో ఆపార్టీ జిల్లా సహాయకార్యదర్శి పోకూరి మాలకొండయ్య జెండా ఆవిష్కరించారు. పార్టీ దివంగత నేతలు సవడారెడ్డి, వలేటి రామవులు స్తూపాల వద్ద, కోటారెడ్డి ఆసుపత్రి సెంటర్‌లో పెయింట్స్‌వర్కర్స్ యూనియన్, బండ్లమిట్ట సెంటర్‌లో టైల్స్‌వర్కర్స్ యూనియన్, మున్సిపల్ కార్యాలయం, ఏరియా ఆసుపత్రిలో, నాంచారమ్మ కాలనీ, ప్రశాంతినగర్ కాలనీలలో సీపీఐ కార్మిక జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయాసంఘాల నాయకులు బీ.సురేష్‌బాబు, మురళీ, ఆనంద్‌మోహన్, ఎస్‌కే హుస్సేన్, నత్తా రామారావు, డి.ఆదినారాయణ, ఎం.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అలాగే ఆటో వర్కర్స్, కారు వర్కర్స్ యూనియన్ కార్యాలయాల వద్ద, కోవూరు రోడ్డు, గవర్నమెంటు ఆసుపత్రి, కోటారెడ్డి ఆసుపత్రి సెంటర్లలో కార్మిక పతాకాలు ఆవిష్కరించారు. పట్టణంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఎస్‌డబ్ల్యూఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు ఎం.నరసింహం, సన్యాసి మహేష్, చెంచురామయ్య, డీ.రమణయ్య, హరికోటేశ్వరరావు, అశోక్, కరీం, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మేడే సందర్భగా ఒంగసముద్రం, పెదపవని గ్రామాల్లో సీఐటీయూ జెండాను భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లుతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లీడర్లు రమాదేవి, సుగుణ, మధులత, భవన నిర్మాణ కార్మికులు షేక్ హజరత్, సురేష్, నాట్యమండలి గాయకుడు మన్నం రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని పలు గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వలేటివారిపాలెంలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మండల సీపీఎం కార్యదర్శి మాదాల రమణయ్య, చెర్లోపాలెంలో మాజీ ఎంపీపీ బూసి అనసూయమ్మ, బడేవారిపాలెం ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త పొనుగోటి భారతి జెండా ఆవిష్కరించారు. నాయకులు కుమార్, మాధవరావు, సాధు చెన్నకేశవులు, జక్రయ్య పాల్గొన్నారు.

బిట్రగుంట : బోగోలు మండలం ఇబ్రహీంపేటలోని సీపీఎం కార్యాలయ ఆవరణలో మండల సీనియర్ నాయకుడు తుమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అన్వర్‌బాషా, రామయ్య, మేరీ, భవన కార్మిక సంఘ నేతలు శ్రీనివాసులు, బాదుల్లా, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

జలదంకి : జమ్మలపాలెంలో వ్యవసాయకూలీ సంఘం, సీఐటీయూ, ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పక్కన ఎర్రజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడపాల సురేష్ పాల్గొన్నారు.

బీద లక్ష్మానంద్‌కు రెడ్‌క్రాస్ జాతీయ పురస్కారం



కావలి, మే 1(ఆంధ్రజ్యోతి): కావలి రెడ్‌క్రాస్ వలంటీర్, విపత్తు నిర్వహణ శిక్షకుడు, రక్తదాన ప్రేరేపికుడు బీద లక్ష్మానంద్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. గత 12 ఏళ్లుగా రెడ్‌క్రాస్‌లో వివిధ రంగాలకు సేవలందిస్తున్న లక్ష్మానంద్ బోగోలు మండలం బిట్రగుంట గ్రామ సచివాలయ సర్వేయర్‌గా పనిచేస్తున్నారు. 2012లో కావలి విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నప్పుడు రెడ్‌క్రాస్‌కు పరిచయమై వలంటీర్‌గా మారి అప్పటి నుంచి సేవలందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి 2023-24 సంవత్సరానికి గాను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

కొలతల ప్రకారం పని చేయాలి

లింగసముద్రం, మే 1(ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పనులకు ఉదయం 6 గంటలకు వచ్చి కొలతల ప్రకారం పనులు చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన కూలి డబ్బులు వస్తాయని ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన మండలంలోని చినపవని, అన్నెబోయినపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. కూలీలకు పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలో పలు గ్రామాలలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని పరిశీలించారు. చినపవని గ్రామంలో పలువురు లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి షేక్ రషీద్‌బాషా, టీఏ జీ.రాఘవ ఉన్నారు.

దేశంలోనే అతిపెద్ద సంక్షేమం పథకం

'ఎన్టీఆర్ భరోసా' : ఎమ్మెల్యే కాకర్ల

జలదంకి, మే 1(ఆంధ్రజ్యోతి): భారతదేశంలోనే పేదలకు అందించే సంక్షేమ పథకాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం అతి పెద్దదని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మండలంలోని జమ్మలపాలెంలో గురువారం ప్రభుత్వ సిబ్బందితో కలసి ఆయన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడు వృద్ధులు, వితంతులవులకు రూ.4వేల, దివ్యాంగులకు



వృద్ధుడికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

రూ.6వేల వంతున ప్రతి నెలా లక్షలాదిమందికి అందిస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏడాదికి రూ.250 వంతున పెంచి ఐదేళ్లకు రూ.1000 చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకేసారి రూ.1000 పెంచిందన్నారు. దివ్యాంగులకు జగన్ హయాంలో ఇచ్చిన రూ.3000ను చంద్రబాబు రూ.6000 చేశారన్నారు. ఈ సందర్భంగా పలువురు అర్హులైన లబ్ధిదారులు తమకు పింఛన్ ఇప్పించాలని ఎమ్మెల్యేని కోరగా అర్హులందరికీ పార్టీలకతీతంగా పింఛన్ వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య, సర్పంచు బుర్రి శ్రీవేణి, నాయకులు మధురెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాధవరావు, ఖాజావలి, మనోజ్, రామారావు, కొండపనాయుడు పాల్గొన్నారు.

అల్లూరు : మండలంలో జరిగిన ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాయి నాయుడు, పాపనబోయిన జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు, శాఖవరం గ్రామ సచివాలయాల్లో పంపిణీ చేస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ నరేంద్రదేవ్ పరిశీలించి లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొండాపురం : మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 95శాతం పూర్తయినట్లు ఎంపీడీఓ ఆదినారాయణరావు తెలిపారు. గుడవళ్లూరులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సర్పంచు బద్దిపూడి మాచర్ల, మాజీ వైస్ఎంపీపీ పోలినేని చంద్రబాబునాయుడు, ఈఓపీఆర్డీ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

మాధవరావు కుటుంబానికి పరామర్శ

వలేటివారిపాలెం, మే 1(ఆంధ్రజ్యోతి) : మండలంలోని అత్తింటివారిపాలెంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ కొల్లూరి మాధవరావు కుటుంబ సభ్యులను కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ గురువారం పరిమిర్శించారు. మాధవరావు తండ్రి నరసయ్యతో పాటు, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ మండల కన్వీనర్ అనుమోల లక్ష్మీనరసింహం, నాయకులు నల్లమోతు చంద్రమౌళి, గుత్తా గోపి, ప్రగడ సుధాకర్, నరసింగ రావు, నరసయ్య, మర్రి అంజయ్య, తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీడీపీవో సునీత

సీతారామపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టాలని సీడీపీవో సునీత అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే ముఖ్యంగా పలు సమస్యలు ఎదుర్కొంటారన్నారు. ఈ కార్యాక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవి, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ తేజస్విని, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశావర్కర్లు , తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

సంగం, మే 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఐటీఐలో 2025 - 26 విద్యా సంవత్సరానికి చేరేందుకు అర్హత కలిగిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు 24వ తేదీ వరకు ఐటీఐ, ఏపీ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. సంగం ఐటీఐలో ఎలక్ట్రీషియన్‌లో 40, ఫిట్టర్‌లో 40 సీట్లు ఉన్నాయన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. మిగతా వివరాలకు 9866720544, 9963950604 నంబర్లను సంప్రదించవచ్చునని తెలిపారు.

సీతారాములకు ప్రత్యేక పూజలు

దుత్తలూరు(ఉదయగిరి), మే 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని సోమలరేగడ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామస్వామి దేవస్థానంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వేదపండితులు స్వామివార్లకు ఆదిత్యాది నవగ్రహారాధన, వాస్తుదేవతారాధన, దీక్షాహోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చలివేంద్రం ప్రారంభం

సీతారామపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద మండల ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ బాబు ఆధ్వర్యంలో గురువారం మండల టీడీపీ నాయకుడు చింతల శ్రీనివాసులు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు భోగినేని కాశీరత్తయ్య, చంద్రరెడ్డి, బూత్ ఇన్‌చార్జ్ తోట మాల్యాద్రి, వార్డు మెంబర్ మనోజ్, మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యవసాయ శాఖ ఏడీ మృతి

వింజమూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న ఎన్ రామిరెడ్డి గురువారం గుండెపోటుతో మృతిచెందారు. సుమారు 25 సంవత్సరాలుగా వ్యవసాయ శాఖలో వివిధ హోదాలలో రామిరెడ్డి అందించిన సేవలను మర్చిపోలేమని పలువురు రైతులు తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

సీతారామపురం, మే 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో 14 పంచాయతీలలోని ప్రతి గ్రా మంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సచివాలయ సిబ్బందితో కలిసి టీడీపీ నాయ కులు ఇంటింటికి తిరిగి అందజేశారు. పోకలవారిపల్లి గ్రామంలో మండల టీడీపీ నాయకుడు చింతల శ్రీనివాసులు సచివాలయ సిబ్బందితో కలిసి వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు.



వితంతు పింఛన్ అందజేస్తున్న మండల టీడీపీ నాయకుడు చింతల శ్రీనివాసులు

వాడవాడలా మేడే సంబరాలు



ఆత్మకూరు : జెండా ఆవిష్కరిస్తున్న సీపీఎం నేతలు, కార్మికులు



ఉదయగిరిలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న సీపీఎం నేతలు

ఆత్మకూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సీపీఎం, సీఐటీయు, ఏఐటియుసి, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎల్ఆర్‌పల్లి, చావిడి సెంటర్, ఆర్టీసీ డిపో ఆవరణలో, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల సమీపంలో, మున్సిపల్ బస్టాండ్ సెంటర్, పడమటివీధి, ఏకలవ్యనగర్, పెద్దమసీదు తదితర సెంటర్లలో సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు డేవిడ్‌రాజు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ సందాని, ఆత్మకూరు నాగయ్య, సాలారుద్దీన్, నాగేంద్ర, సిఐటియు, యూటిఎఫ్ నాయకులు జి శివప్రసాద్, లక్కు ప్రసాద్, వాగాల శ్రీహరి, హజరత్తయ్య, ప్రజానాట్య మండలి ప్రముఖ కళాకారుడు గద్దర్‌బాబు, సీఐటీయు, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు షేక్ హయ్యాత్‌బాష, మహమ్మదాలీ తదితర నేతలు జెండాలు ఆవిష్కరించారు. పట్టణంలో మేడే సందర్భంగా ఏఐటీయుసీ, మున్సిపల్ వర్కర్స్ ఆటోయూనియన్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయుసీ, సివిల్ సప్లయ్ కార్మికుల నాయకులు పాల్గొన్నారు.

● ఏఎస్ పేట : ఏఎస్ పేటలో గురువారం కార్మిక దినోత్సవం సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంటా లక్ష్మీపతి, షేక్ దిలియాజ్, డీసీ వెంగయ్య, గయాజ్, సయ్యద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

●సంగం : మండల కేంద్రమైన సంగంలో కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో ఎలక్ట్రికల్ సిబ్బంది, బస్టాండ్ సెంటర్‌లో ఆటో కార్మికులు జండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

●అనంతసాగరం : మండల కేంద్రమైన అనంతసాగరంలో గురువారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ర్యాలీ చేపట్టారు. జెండా ఆవిష్కరణలో సీపీఎం, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

● ఉదయగిరి : పట్టణంలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో మేడే సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య భవనం, పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు కాకు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే కుర్రపల్లి, గండిపాళెం గ్రామాల్లో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఫరుద్దీన్, కోడె రమణయ్య, కామాక్షమ్మ, నాగేశ్వరరావు, నాయబ్, యస్థాని, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● వరికుంటపాడు(ఉదయగిరి రూరల్) : స్థానిక విద్యుత్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సంబరాలను ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి మట్టె హరినారాయణ, అధ్యక్షుడు వై రమణారెడ్డి, నాయకులు ఓబయ్య, జీ.ఏసు, వై.చెన్నకేశవులు, పలు శాఖల ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పత్తికి నీరు విడుదల

లింగసముద్రం, మే 1(ఆంధ్రజ్యోతి): రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి పత్తి పంటకు శుక్రవారం నుంచి నీరు విడుదల చేయాలని ప్రాజెక్టు ఆయకట్టు సంఘం ఛైర్మన్, ఆయకట్టు సంఘాల ప్రతినిధులు, అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు గురువారం కందుకూరులోని రాళ్లపాడు ప్రాజెక్టు ఈఈ కార్యాలయంలో ఆయకట్టు సంఘం ఛైర్మన్ ఏలూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తీర్మానించారు. శుక్రవారం ఉదయం నుంచి ఈనెల 8వ తేదీ వరకు కుడి కాలువ ద్వారా నీరు విడుదల తీర్మాన ప్రతిపాదనను ఈఈ మునిరత్నంకు నివేదించారు. దీంతో కుడి కాలువ నుంచి 60 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఈఈ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రా జెక్టు డీఈ ఎం.వెంకటేశ్వర్లు, ఏఈలు జీ.చంద్రమౌళి, మనోహర్, చీమలపెంట, పూరేటిపల్లి, శాయిపేట, బసిరెడ్డిపాలెం, చినపవని ఆయకట్టు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కుక్కలు, కోతుల స్వైర విహారం

● గ్రామస్థుల బెంబేలు

మర్రిపాడు, మే 1 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో కుక్కలు, కోతుల స్వైర విహారంతో గ్రామస్థులు బెంబేలెత్తిపోతున్నారు. మర్రిపాడు మండల కేంద్రానికి 3 కిలోమీటర్ల దూరంలో వెలుగొండ అడవులు ఉండడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లోని కుక్కలు, పొలాల్లోని కోతులను పట్టి అడవి ప్రాంతంలో వదదిలేసి వెళ్తుం టారు. అవి గ్రామాల్లోకి ప్రవేశించి బీభత్సం సృష్టిస్తున్నాయి. ఉదయం ఆరు గంటల నుంచే ఒక్కసారిగా కోతులు నివాసాల్లోకి ప్రవేశిస్తుండటంతో బెంబేలెత్తిపోతున్నారు. వాటి బారి నుంచి తప్పించుకునేందుకు కొందరు అధిక మొత్తంలో ఖర్చు చేసి ఇళ్లకు ఇనుప తడికెలను ఏర్పాటు చేసుకుంటున్నారు. బస్టాండ్ సెంటర్‌లో సరుకులు తీసుకెళ్తున్న వారి మీద పడి చేతుల్లో సంచులను లాక్కెళ్తున్నాయి. అలాగే కుక్క లు వీధుల వెంబడి గుంపులు గుంపులుగా తిరుగుతూ దాడిచేసి గాయపరుస్తున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండల కేంద్రంలో ఒకే కుక్క 12మందిని కరిచి గాయపరిచిందని, దీంతో పిల్లలను ఇళ్ల నుంచి బయటకు పంపాలంటే భయపడాల్సి వస్తోందని, ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కోతులు, కుక్కల బెడద నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



గ్రామంలో సంచరిస్తున్న కుక్కలు

60 శాతం భూసార పరీక్షలు పూర్తి

● వ్యవసాయాధికారి శ్రీహరి



సంగం, మే 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో భూసార పరీక్షలు 60 శాతం పూర్తయ్యాయని, మరో వారంలో నూరుశాతం పూర్తి చేస్తామని మండల వ్యవసాయాధికారి శ్రీహరి తెలిపారు.

? భూ సార పరీక్షల వల్ల రైతులకు కలిగే ఉపయోగమేమిటి.

! భూమి యొక్క స్వభావం తెలుస్తుంది. భూమిలో ఏ ఖనిజాలు లోపించాయో తెలుస్తుంది. తద్వారా భూమికి ఎరువులు అందించి దిగుబడి పెంచేందుకు భూసార పరీక్షలు ఉపయోగపడతాయి.

? తీసిన శాంపిల్స్ ఫలితాలు ఎప్పుడు ఇస్తారు.

! భూసార పరీక్షల ఫలితాలు నెలరోజుల్లో అందచేస్తాం.

? పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నారా.

! ప్రతి రైతు సేవా కేంద్రంలో జనుము, జీలగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. జీలగలు 45 క్వింటాలు, జనుము 23 క్వింటాలు ఉన్నాయి. కావలసిన రైతులకు 50 శాతం రాయితీతో ఇస్తున్నాం.

? ఎడగారు సాగుకు ఏ రకం విత్తనాలు రైతులకు సూచిస్తున్నారు.

! ఎడగారులో కెఎన్ఎం 1638, కెఎన్ఎం 733, ఎన్ఎల్ఆర్ 34449, ఎన్ఎల్ఆర్ 3354 రకం విత్తనాలు సాగు చేయడం మంచిది. పంపిణీ చేసేందుకు ఇండెంట్ పెట్టి ఉన్నాం. త్వరలో వస్తాయి. రాగానే పంపిణీ చేస్తాం.

కాలువలో పూడికతీత



కాలువలో పూడిక తీస్తున్న ఎక్స్‌కవేటర్

అనంతసాగరం, మే 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మినగల్లు పంచాయతీ లక్కరాజుపల్లిలో కాలువలో పూడికతీత పనులను గురువారం జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీధర్ తన సొంత నిధులతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉదయగిరి రవి, నాయకులు అరబ్, ప్రసాద్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	117
స్కిన్ చికెన్	212
స్కిన్‌లెస్	232

కోడిగుడ్ల ధర (100): 445

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.9059
వెండి కిలో ధర	రూ. 96,500
వెండి ఒక గ్రాము	రూ.99.50

నేడు రామానుజులకు సహస్ర కలశాభిషేకం

నెల్లూరు (సాంస్కృతికం), మే 1 (ఆంధ్రజ్యోతి) : రంగనాథ స్వామి ఆలయంలో జరుగుతున్న భగవద్రామానుజాచార్యుల తిరునక్షత్ర ఉత్సవాల్లో శుక్రవారం ఏకోత్తర సహస్ర కలశాభిషేకం (1001), పుష్ప పల్లకీ ఉత్సవం జరగనున్నాయి. గురువారం పల్లకీ సేవ జరిగింది.

● **ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం**

పప్పులవీధి ఆంజనేయస్వామి దేవస్థానం 13వ వార్షికోత్సవం శుక్రవారం జరుగుతుందని ఆలయ పాలక వర్గం ఓ ప్రకటనలో పేర్కొంది. ఉదయం 8గంటలకు 108 కలిశాలతో అభిషేకం, రాత్రి 7.30 గంటలకు పుష్పయాగం జరుగుతుందని తెలిపింది.

సీతారామచంద్రులకు ప్రత్యేక పూజలు

ఇందుకూరుపేట, మే 1(ఆంధ్రజ్యోతి) : గంగపట్నం పల్లెపాలెంలో గురువారం సీతారామచంద్రుడికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ రెడ్డి, రావెళ్ల వీరేంద్రనాయుడు, పొన్నెబోయిన చెంచుకిషోర్‌యాదవ్, కొండూరు సుధాకర్‌రెడ్డి, బొద్దులూరు సుధాకర్, అవ్వారు ఏడుకొండు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జేఎస్ రెడ్డికి ప్రముఖుల నివాళి

మనుబోలు, మే 1 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పారిశ్రామికవేత్త జేఎస్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని మనుబోలులో గురువారం నిర్వహించారు. జేఎస్ రెడ్డి తోటలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. అనంతరం జేఎస్ రెడ్డి కుమారుడు భక్తవత్సల రెడ్డిని, కుమార్తె రాధికా రెడ్డిని పరామర్శించారు. కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, సినీ నిర్మాత తిరుపతి రెడ్డి, విజయా డెయిరీ రంగారెడ్డి, అల్లారెడ్డి శ్యాం సుందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

తెలుగుదేశం హయాంలోనే పింఛన్లకు నాంది

తోటపల్లిగూడూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ హయాంలోనే పేదల పింఛన్లకు నాంది పలికిందని సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని విలుకానిపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ పింఛన్ల పెంపుదల అమలులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ గోపిరెడ్డి పావని, రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ కార్యదర్శి గోపిరెడ్డి వెంకటేశ్వర్లు యాదవ్, చేవూరి శ్రీనివాసులు, తోవగుంట శివయ్యనాయుడు, టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'అరుణపై అసత్య ఆరోపణలు తగవు'

కోవూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): దిశ పోలీసుస్టేషన్ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సభ్యురాలు నిడిగుంట అరుణపై అసత్య ఆరోపణలు తగవని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బల్లి వెంకయ్య పేర్కొన్నారు. స్థానిక ఎన్జీఓ హోమ్ ఎదుట గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులు అరుణపై ఆరోపణలు చేయడం తగదని, ఆమె సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోందంటూ ప్రచారం చేయడం నేరమన్నారు. అసత్య ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, నిందితులపై కేసు నమోదుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కే ప్రభుదాస్, డమ్ము రాజశేఖర్, బల్లి శరత్‌కుమార్, రాజశేఖర్ ఉద్యోగ సంఘాల నాయకులు పీ మదన్, పీ రాఘవులు పాల్గొన్నారు.

శ్మశానానికి రోడ్డు మంజూరు

తోటపల్లిగూడూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపాలెం గ్రామంలో హరిజనవాడ నుంచి శ్మశానం వరకు సిమెంటు రోడ్డు మంజూరు కాగా నిర్మాణ పనులను స్థానిక టీడీపీ నేత శ్రీనివాసులు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌తో పాటుగా గ్రామ ఉపసర్పంచ్ శ్రీహరి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ

నెల్లూరు (హరనాథపురం) : ఉన్నత ఆశయంతో దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం వీపీఆర్ నివాసంలో విడవలూరు మండలం ముదివర్తికి చెం దిన పత్తిపాటి గోపి, ఇందుకూరుపేట మండలం పోతురాజు దిబ్బకు చెందిన ఓరుసు సాంబయ్యకు ఆమె ట్రైసైకిళ్లను అందజేశారు.



కోలాటం ఆడుతున్న మహిళలు



నగరంలో సీపీఎం శ్రేణుల ప్రదర్శన

మే డే సంబరాలు

నెల్లూరు (వైద్యం), మే 1 (ఆంధ్రజ్యోతి) : నగరంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం మే డే సంబరాలు జరిగాయి. వెంకటేశ్వరపురం, జలకన్య బొమ్మ, ఏసీ నగర్, వేదాయపాళెం, ఆర్టీసీ, కనకమహల్ తదితర సెంటర్లలో సీపీఎం జెండా ఎగురవేశారు. సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ మే డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, జెండా ఆవిష్కరణలు, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నా మని చెప్పారు. ఈ నెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, కటారి అజయ్‌కుమార్, కత్తి శ్రీనివాసులు, చంద్ర రాజగోపాల్, శ్రీరాములు, కట్టా సతీష్, పెంచల నర్సయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

● సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద నాయకులు పార్టీ జెండా ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. పార్టీ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, రామరాజు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు నేటికీ దోపిడీకి గురవుతున్నారన్నారు. కార్మికులకు అండగా వారితో కలిసి పోరాటం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు షాన్‌వాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ అహ్మద్, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కన్వీనర్ వినోదిని, ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ నగర అధ్యక్షకార్యదర్శులు వనజ, సోఫియా, తదితరులు పాల్గొన్నారు.

● సండే మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏఐఎఫ్‌టీయూ జెండాను మార్కెట్ కమిటీ అధ్యక్షుడు హఫీజుద్దీన్ ఆవిష్కరించారు. ఆ యూనియన్ జిల్లా నాయకుడు యానాదయ్య మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. విశాఖ ఉక్కు, నేలటూరు జెన్కో వంటి సంస్థలను ప్రైవేట్‌పరం చేసేందుకు యత్నిస్తోందని, దీనివల్ల ఎంతో మంది కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సండే మార్కెట్ నాయకులు శరవణన్ సెంథిల్, నాగస్వామి, హరి, మునిస్వామి, నాగేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

● **నెల్లూరు రూరల్లో..**

నెల్లూరు రూరల్: రూరల్ మండలంలో గురువారం కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మేడేను ఘనంగా నిర్వహించారు. సౌత్‌మోపూరు, వెల్లంటి గ్రామాల్లో సీపీఐ నాయకుడు పముజుల దశరథరామయ్య ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగుర వేశారు. ఉద్యమాల్లో అశువులుబాసిన వారికి నివాళి అర్పించారు. నాయకుడు పముజుల హరి, కార్యకర్తలు పాల్గొన్నారు. ములుముడి, వెల్లంటి, మాదరాజు గూడూరు, సౌత్‌మోపూరు గ్రామాల్లో సీపీఎం నాయకులు చంద్రమౌళి, జనార్దన్, తిరుపాలు ఎర్ర జెండాలను ఆవిష్కరించారు. అమరులకు నివాళి అర్పించారు.

● **ఇందుకూరుపేట** : ఇందుకూరుపేట, మైపాడు, పల్లిపాడు గ్రామాల్లో సీపీఎం నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఇందుకూరుపేటలో జిల్లా ఆటో కార్మిక సంఘం ప్రధాని కార్యదర్శి కోలగట్ల సురేష్ విచ్చేసి ఎర్రజెండాను ఆవిష్కరించారు. మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మైపాడు, పల్లెపాడు, లేబూరు గ్రామాలలో సీపీఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, తిక్కవర సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



ములుముడిలో అమరులకు నివాళి అర్పిస్తున్న నాయకులు

కార్మికులకు బోనస్ ఇవ్వాలి

నెల్లూరు (సాంస్కృతికం), మే 1 (ఆంధ్రజ్యోతి) : మే డేకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన గుర్తింపు ఇవ్వడంలేదని ఏ ట్రస్ట్ ఫర్ ఆల్ వ్యవస్థాపకుడు అళహరి వెంకటేశ్వర్లు ఆరోపించారు. మే డే సందర్భంగా కార్మికులకు బోనస్ ప్రకటించాలని, సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయాలని కోరారు. ఈ అంశాలతో కూడిన కరపత్రాలను వీఆర్ హైస్కూల్ కూడలిలో గురువారం ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ చెన్నకేశవులు, సీహెచ్ చంద్ర పాల్గొన్నారు.

వేసవి క్రీడలు ప్రారంభం

● పలు ఆటల్లో శిక్షణ శిబిరాలు ● క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ

నెల్లూరు(విద్య), మే 1 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడాంశాల్లో 57 శిబిరాలు మొదలయ్యాయి. ప్రతిరోజూ ఉదయం 5 నుంచి 7.30 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు జరిగే శిక్షణ ఇవ్వనున్నారు. క్రీడాకారులకు నిత్యం పౌష్టికాహారం అందించేందుకు పలువురు దాతలు ముందుకు రావడంతో ఆయా ప్రాంతాల్లో బాల, బాలికలకు ఆహారాన్ని కూడా అందచేస్తున్నారు.

● ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు కోడిగుడ్లు, అరటి పండు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. డీఎస్‌డీవో ఆర్‌కే యతిరాజ్ అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడాకారులకు ఉచితంగా పౌష్టికాహారం అందించడం అభినందనీయమన్నారు. బాల, బాలికలు కూడా అవకాశాలను అందిపుచ్చుకుని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పోబోలు సత్యనారాయణ, కార్యదర్శి టీ సురేష్ కుమార్, న్యాయవాది వేలూరు రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

● ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు అతిథిగా పాల్గొని క్రీడాకారులకు, వాకర్స్‌కు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ వేసవిలో నెలరోజులు క్రీడాకారులు, వాకర్స్‌కు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కిలారి శ్రీనివాసులు నాయుడు, కార్యదర్శి జీ నారాయణరెడ్డి, కోశాధికారి మాగంటి ప్రసాద్, ఎలెక్ట్ గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో...

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడా ప్రాంగణంలో వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. క్రీడాకారులకు శిక్షణకు సంబంధించిన నియమ, నిబంధనలు తెలియచేసి పౌష్టికాహారాన్ని అందచేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి కేఎస్ రెడ్డి, కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

● ఆయుష్షు, ఆరోగ్యం పెంచేదే యోగా అని సెట్నెల్ సీఈవో నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నగరంలోని స్వతంత్ర పార్కులో యోగా శిక్షణ తరగతుల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. యోగా మాస్టర్ ముత్యాల రవీంద్ర, జయప్రకాష్, రాయప్ప, మానస, రామ్మోహన్‌రావు, అబ్బాయిరెడ్డి పాల్గొన్నారు.



బాలలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న డీఎస్‌డీవో, వాకర్స్

శంకరరావు పోరాటం విజయవంతం

● జిల్లా బీసీ సంక్షేమ సంఘం

నెల్లూరు (హరనాథపురం), మే 1 (ఆంధ్రజ్యోతి) : కులగణన జరిపించడం ద్వారా సామాజిక న్యాయాన్ని గెలిపించేందుకు, ధర్మయుద్ధం చేసిన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర రావు ఎట్టకేలకు విజయం సాధించారని, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పలమాల శ్రీహరిరావు అన్నారు. నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాల యంలో గురువారం శంకరరావు చిత్రపటానికి ఆయన, బీసీ సంఘం నాయకులతో కలిసి పాలభిషేకం చేశారు. ఈసారి జరిపే జనగణనతో పాటే సమగ్ర కుల గణన జరుపుతామంటూ కేంద్ర మంత్రి మండలి నిర్ణయించడాన్ని హర్షిస్తున్నామని చెప్పారు. 1931 తర్వాత దేశంలో కుల గణన జరగలేదని, బీసీల సాధికారికతకు కుల గణన అత్యంత కీలకంగా భావించి, శంకరరావు నేతృత్వంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ముంగర శైలజ, కార్యదర్శి నర్మద, మిస్‌యూ జోహార్ సంఘ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు సలీం, తరుణ్‌సింగ్, నాగశయనరావు పాల్గొన్నారు.



శంకరరావు చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న నాయకులు

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

నెల్లూరు (హరనాథపురం), మే 1 (ఆంధ్రజ్యోతి) : వీఆర్ కళాశాలలో 1983- 86 సంవత్సరాల మధ్య బీకాం చదివిన విద్యార్థులు గురువారం ఆ కళాశాల వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిని మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, సీఐ కోటేశ్వరరావు ప్రారంభించారు. భానుశ్రీ మాట్లాడుతూ బీకాం పూర్వ విద్యార్థులు ఎక్కడెక్కడో ఉద్యోగాల్లో ఉంటూ గురువారం అందరూ ఒక చోటకు చేరుకుని మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ కళాశాల అధ్యాపకులు సుధాకర్, రామచంద్రారెడ్డి, పూర్వ విద్యార్థులు వెంకటేశ్వరరావు, వెంకట్, సుబ్బారావు, ఆడిటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న భానుశ్రీ, కోటేశ్వరరావు

షర్మిలపై కేంద్ర ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదు

నెల్లూరు(క్రైం), మే 1 (ఆంధ్రజ్యోతి) : ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలపై ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదు చేశామని బీజేపీ నాయకుడు మిడతల రమేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి పరిణామాలపై షర్మిల వ్యాఖ్యలు కుట్రపూరితంగా ఉన్నాయని, దేశ భద్రత దృష్ట్యా ఆమెపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. షర్మిల పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పరోక్షంగా సమర్థిస్తూ ప్రధాని మోదీని టెర్రరిస్ట్‌గా పేర్కొందని ఆరోపించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తామని కాంగ్రెస్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేసిందని గుర్తు చేశారు.



కోవూరు : సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఎం నాయకులు



సైదాపురం: మేడే వేడుకలు నిర్వహిస్తున్న కార్మికులు



తోటపల్లి గూడూరు: చలివేంద్రం ప్రారంభిస్తున్న సీపీఎం జిల్లా నాయకులు

వాడవాడలా మేడే వేడుకలు

కోవూరు, మే 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోవూరు పట్టణంలోని మందబయలు, మైథిలి, పీఆర్‌ఆర్ కాలనీ కూడళ్లల్లో, గుమ్మళ్లదిబ్బ కాలనీల్లో, పాటూరు, లేగుంటపాడు, పోతిరెడ్డిపాళెం, పాటూరు, గంగవరం గ్రామాల్లో ఎర్రజండాను ఆవిష్కరించారు. కాగా, వవ్వేటి సుబ్బారెడ్డి స్థూపం ఎదుట పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జక్కా శేషమ్మ, సీపీఎం నాయకులు గండవరపు శేషయ్య, సుబ్బారావు, రమేష్, సర్దార్, దయాకర్, పెద్దబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

● **విడవలూరు:** అన్నా రెడ్డిపాళెం, అలగానిపాడు గ్రామాల్లోని సీపీఎం కార్యాలయాల్లో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. విడవలూరులో మండల పార్టీ నాయకుడు తూళ్లూరు గోపాల్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గాదెలదిన్నెలో సీపీఎం నాయకుడు వెంకటరాయులు పార్టీ జెండా ఆవిష్కరించారు.

● **సైదాపురం:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సర్కిల్ వద్ద జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షుడు కె రమేష్, సంఘాల నాయకులు డీపీ పోలయ్య, మమత, వెంకటయ్య, చెంగళ్‌రావు, శీను, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

● **పొదలకూరు:** స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద సీపీఎం జెండాను యూటీఎఫ్ సీనియర్ నాయకుడు బి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం నుంచి సీపీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వ హించారు. ఈసందర్భంగా పంచాయతీ బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఆటోస్టాండ్‌లో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్మికులు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేసి మజ్జిగను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సీపీఎం పొదలకూరు మండల బాధ్యుడు అల్లాడి గోపాల్, యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు బి వెంకటేశ్వర్లు, పొదలకూరు మండల కమిటీ బాధ్యుడు బి మనోహర్ మాట్లాడుతూ ఈనెల 20న పొదలకూరులో జరిగే కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడి మణి, వెంకటేశ్వర్లు, హమాలీలు, ఆటో, రిక్షా కార్మికులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



పొదలకూరు: ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



మనుబోలు: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఆటో కార్మికులు, సీపీఎం నాయకులు

● **తోటపల్లిగూడూరు:** మండలంలోని పేడూరు, కృష్ణారెడ్డి పాలెం, నరుకూరు సెంటర్‌లో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక సీఐటీయూ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా నరుకూరు సెంటర్ వరకు వచ్చి అక్కడ ఆటో యూనియన్ ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. సీఐటీయూ ఆటో నెల్లూరుజిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షుడు మారుబోయిన రాజా పర్యవేక్షణలో సీపీఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కాల్తిరెడ్డి రమణమ్మ, మండల శాఖ సభ్యులు పాల్గొన్నారు.

● **మనుబోలు:** సీపీఎం నాయకులు తలారి దేవదానం, నెల్లూరు యాదగిరి, రమేష్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ఆటో స్టాండు వద్ద జెండా ఆవిష్క రించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సం ఘం అధ్యక్షుడు జడ శివ, ఉపాధ్యక్షుడు కొమ్మల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

● **బుచ్చిరెడ్డిపాళెం :** బుచ్చితోపాటు దామరమడుగు, కాళయకాగొల్లు, శ్రీరంగరాజపురం, పెనుబల్లి, జొన్నవాడ, రేబాల మినగల్లు, పంచేడులో గురువారం మేడే వేడుకలను సీపీఎం, సీఐటీయూ, ఆటో, వ్యవసాయ, హమాలీ, తదితర కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి మల్లికార్జున, సీపీఎం జిల్లా నాయకుడు జొన్నలగడ్డ వెంకమరాజు, గండవ పరపు శ్రీనివాసులు, పి.మల్లికార్జున, సురేష్, పోతంశెట్టి శ్రీనివాసులు, జానీ బాషా, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులను సత్కరించిన ఎంపీడీవో భవాని

పారిశుధ్య కార్మికులకు సత్కారం

రాపూరు : కార్మిక దినోత్సవం సంద ర్భంగా రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని పారిశుధ్య కార్మికులను మండల ప్రజా పరిషత్ అధికారిణి మారెళ్ల భవాని సత్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో తొలుత పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం సిబ్బందిని శాలువాలతో సత్కరించి దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన వీర మహిళ కొండాపురం కస్తూరి, పంచాయతీ సెక్రటరీ కవిత, వీఆర్వో సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

● కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



గుండాలమ్మపాలెంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

కొడవలూరు, మే 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మండలంలోని గుండాలమ్మపాలెంలో గురువారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్మించనున్న సిమెంటు రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ప్రజాప్రతినిదులను భాగస్వాములను చేయడం ద్వారా ప్రతినెల నేరుగా ప్రజలను కలిసే అవకాశం కలుగుతుందని, తద్వారా సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు స్ఫూర్తిరెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, సర్పంచు దివ్యారెడ్డి, నాయకులు కోటంరెడ్డి అమరేంద్రారెడ్డి, పల్లంరెడ్డి సురేష్‌రెడ్డి, జీ.శేఖర్ రెడ్డి, పి.సాయిమోహన్‌రెడ్డి, కేతు వెంకటరమణారెడ్డి, చెక్క మదన్, సుజిత్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

కోవూరు : పోతిరెడ్డిపాళెం సమీపంలో ముంబై జాతీయ రహదారిపై బుధవారం పూరింట్లోకి కారు దూసుకెళ్లిన ఘటనలో మృతి చెందిన నిడిగుంట వెంకటరమణయ్య కుటుంబానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ముందుగా. మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజ గోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ బ్రహ్మోత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, నాయకులు గాదిరాజు అశోక్ కుమార్, మల్లారెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి తదితరులున్నారు.

స్టేడియం కార్మికులకు టీ షర్టుల పంపిణీ

నెల్లూరు(విద్య), మే 1 (ఆంధ్రజ్యోతి) : మేడే సందర్భంగా స్మైల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో పనిచేసే కార్మికులకు గురువారం టీ షర్టులు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మ దార్, గౌరవాధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, కార్యదర్శి అజ్మీర్ బాషా, కోశాధికారి నారాయణ, డీఎస్‌డీవో యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

● స్కూటర్‌పై 98వేల కిలోమీటర్ల సంకల్పయాత్ర

అమ్మ కోసం



శ్రీవారిని దర్శించుకున్న ఆనందంలో అమ్మా కొడుకులు

పాత బజాజ్ చేతక్ స్కూటర్ నడుపుతూ కొడుకు.. వెనుక సీటుపై అమ్మ.. ఒకటీ రెండూ కాదు, ఇలా 98వేల కిలోమీటర్లు తిరిగి తిరుమలకు వచ్చారు ఈ తల్లీకుమారులు. ఉల్లాసంగా ఉత్సాహంగా దూసుకుపోతున్న వీరిని పలకరించినపుడు ఆసక్తికరమైన అనేక సంగతులు పంచుకున్నారు.

స్కూటర్ నడుపుతున్న దక్షిణామూర్తి కృష్ణకుమార్‌ది మైసూరు. బెంగళూరులోని ఒక కార్పొరేట్ సంస్థలో టీం లీడర్‌గా ఉద్యోగం. 2015లో తండ్రి చనిపోవడంతో అమ్మను బెంగళూరుకు తీసుకువచ్చాడు. జీవన సహచరుడ్ని కోల్పోయిన దుఃఖంలోంచి అమ్మను బయటకు తీసుకురావడానికి రోజూ ఆఫీసు నుంచి వచ్చాక ఆలయాల గురించి చెప్పేవాడు. ఆమె ఎంతో ఆసక్తిగా వినేది. ఒకరోజు ఎందుకో.. 'అమ్మా.. నువ్వు ఇప్పటిదాకా ఏయే ఆలయాలు సందర్శించావు?' అని అడిగాడు. నోటితో కాకుండా తొణికిసలాడే కన్నీటితో అమ్మ సమాధానం చెప్పింది. తన సమీపంలో ఉండే ఒక్క ఆలయానికి కూడా ఆమె ఇప్పటిదాకా వెళ్లనేలేదు అని తెలుసుకుని తల్లడిల్లిపోయాడు. 68 ఏళ్ల వయసు వచ్చినా ఇల్లు తప్ప ఆమెకు మరో ప్రపంచం తెలీదు. 'నీకు దేశంలో ఉన్న అన్ని ఆలయాలూ చూపిస్తానమ్మా!' అని కృష్ణకుమార్ తల్లికి మాటిచ్చాడు. ఉద్యోగం చేస్తూ అమ్మకి ఆలయాలన్నీ చూపించడం సాధ్యం కాదని అతనికి అర్థమైంది. 2018లోనే రూ.60 వేలు జీతం వచ్చే ఉద్యోగాన్ని వదిలేశాడు. 2018 జనవరి 16న తన బజాజ్ స్కూటర్ మీదే 'మాతృ సేవా సంకల్ప యాత్ర' ప్రారంభించాడు. కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఝార్ఖండ్, బిహార్, పశ్చిమబెంగాల్, సిక్కిం, అస్సాం, మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, అరుణాచల్‌ప్రదేశ్.. ఇలా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలన్నీ తల్లితో స్కూటర్‌పై తిరుగుతున్నాడు ఈ 45 ఏళ్ల కుమారుడు. నేపాల్, భూటాన్‌కూ తల్లితో స్కూటర్‌పైనే వెళ్లాడు. ఇప్పటికి 98,109 కిలోమీటర్లు ప్రయాణించాడు. గురువారం తిరుమలకు చేరుకుని తల్లి చూడరత్నమ్మతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నాడు. తన సంకల్పయాత్రకు అవరోధం కాకూడదని కృష్ణకుమార్ పెళ్లి కూడా చేసుకోలేదు. ఎందుకీ త్యాగం? అని అడిగితే, 'చనిపోయాక శ్రాద్ధకర్మలు ఘనంగా చేయడం కాదు.. బతికి ఉన్నపుడు సంతోషపెట్టడమే కొడుకుగా నా బాధ్యత' అని సమాధానం ఇచ్చాడు. ఈ సంకల్ప యాత్రలో ప్రయాణిస్తున్నది ఇద్దరు కాదు, ముగ్గురు. అంటూ తన స్కూటర్ వైపు మురిపెంగా చూశాడు. 'నాకు 21 ఏళ్ల వయసులో నాన్న ఇచ్చిన కానుక ఇది. దీని మీద తిరుగుతూ ఉంటే నాన్న కూడా మాతోపాటే యాత్రలు చేస్తున్నట్టుగా ఉంది. ఈ యాత్రకు ముగింపు లేదు. అమ్మా నేనూ ఓపిక ఉన్నంతదాకా ఇలా తిరుగుతూనే ఉంటాం. ఒక్కో గుడినీ సందర్శిస్తూ ఉంటే అమ్మ గొప్ప ఆనందం పొందుతోంది. నాకు జన్మనిచ్చిన తల్లికి ఇంతకన్నా ఏవిధంగా రుణం తీర్చుకోగలను?' అని అమ్మను అల్లుకుపోయి ఆనందంగా చెప్పాడు కృష్ణకుమార్.



బైక్‌పై కుమారుడు కృష్ణకుమార్, తల్లి చూడరత్నమ్మ

- తిరుమల, ఆంధ్రజ్యోతి

ప్రధాని సభకు 70 బస్సులు



బస్‌లో బయలుదేరుతున్న ప్రజలు

తిరుపతి (కలెక్టరేట్), మే 1(ఆంధ్రజ్యోతి): అమరావతిలో శుక్రవారం జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు భారీ ఎత్తున జనం తరలివెళ్లారు. కలెక్టర్ వెంకటేశ్వర్ నేతృత్వంలో 70 బస్సుల్లో సుమారు 3వేల మంది గురువారం రాత్రి బయలుదేరారు. సభ ముగియగానే తిరిగి స్వగ్రామానికి చేరుకునే వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతులు కల్పిస్తున్నట్లు డీఆర్వో నరసింహులు తెలిపారు. కాగా, తిరుపతితో పాటు చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచీ చాలావరకు బస్సులు అమరావతికి వెళ్లాయి. దీంతో తిరుపతి బస్టాండులో బస్సుల కొరతతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. శుక్రవారమూ ఇదే పరిస్థితి ఏర్పడనుంది.

మూడు టన్నుల రేషన్ బియ్యం సీజ్

తిరుపతి(నేరవిభాగం), మే 1(ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా పలమనేరు నుంచి నెల్లూరుకు తరలిస్తున్న మూడు టన్నుల రేషన్ బియ్యాన్ని తిరుపతి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వెస్ట్ సీఐ మురళీమోహన్ వివరాల మేరకు.. చిత్తూరు జిల్లా పలమనేరు, బైరెడ్డిపల్లి, గంగవరం, చిత్తూరు, బంగారుపాళ్యం, తిరుపతి జిల్లా తిరుపతి, పాకాల, చంద్రగిరి నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని వ్యాను ద్వారా నెల్లూరుకు తరలిస్తున్నారు. తిరుపతి సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ సురేంద్రకు అందిన సమాచారం మేరకు వెస్ట్ సీఐ మురళీమోహన్ నేతృత్వంలో పోలీసులు, సివిల్ సప్లయిస్ సిబ్బంది కృష్ణాపురం ఠానా వద్ద పట్టుకున్నారు. మూడు టన్నుల రేషన్ బియ్యంతో పాటు వాహనాన్ని సీజ్ చేశారు. బైరెడ్డిపల్లి మండలం బెల్లంమడుగు గ్రామానికి చెందిన ఎం.కిషోర్ రెడ్డి హస్తమున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వెస్ట్ సీఐ కేసు నమోదు చేశారు.

సింగిల్‌విండోల పీఏసీలకు గడువు పొడిగింపు

● చిన్నగొట్టిగల్లు విండో పీఐసీ మార్పు

తిరుపతి, మే 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సత్యవేడు, సిద్ధవరం, చిట్టమూరు సింగిల్‌విండోలు, సూళ్ళూరుపేట ఫార్మర్స్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీల ప్రస్తుత పర్సన్ ఇంచార్జి కమిటీల గడువు బుధవారంతో ముగిసింది.దీంతో ఈ నాలుగు సహకార సంఘాల పీఐసీల గడువును అక్టోబరు 30 వరకూ ప్రభుత్వం పొడిగించింది. చిన్నగొట్టిగల్లు సింగిల్‌విండోకు పీఐసీగా చంద్రగిరి సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.ఉమాపతి స్థానంలో చంద్రగిరి సహకార శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ టి.ప్రదీప్‌ను నియమించింది.

కాలుష్య కారక వాహనాలకు నో ఎంట్రీ

తిరుమల, మే1(ఆంధ్రజ్యోతి): కాలుష్యం పెరగడానికి కారణమవుతున్న 25 వాహనాలను తిరుమలకు రాకుండా నిషేధం విధించారు. ఆర్టీవో అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించారు.. 25 వాహనాల నుంచి అధికంగా కాలుష్య పొగ విడుదలవుతున్నట్టు గుర్తించారు. వీటికి అనుమతి నిరాకరించారు. కండీషన్ సక్రమంగా ఉన్న తర్వాతే అనుమతిస్తామన్నారు. సరైన పత్రాలు, ట్రాక్స్, ఫిట్నెస్ లేని 19 వాహనాలకు సంబంధించి రూ.2.80 లక్షలు జరిమానా విధించారు. తనిఖీల్లో ఆర్టీవో కార్యాలయ ఎంవీఐలు శ్రీనివాసులు, రమణానాయక్, అంజనేయప్రసాద్, తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట నుంచి నాయుడు పేట వరకు.. 57 కిలోమీటర్లు, రూ.2510 కోట్లతో నిర్మించిన ఆరు వరసల జాతీయ రహదారిని శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ రహదారి జిల్లాను కోల్‌కతా-చెన్నై నేషనల్ హైవే-16తో అనుసంధానం చేసింది.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి



రేణిగుంట వద్ద ఆరు వరసల రహదారి

6 వరసల రహదారి

57 కిలోమీటర్లు.. రూ.2510 కోట్లు

● రేణిగుంట- నాయుడుపేట హైవేని నేడు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని

● ఊపందుకోనున్న పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలు

వాస్తవానికి రేణిగుంట నుంచి నాయుడుపేటకు డబుల్ రోడ్డు మాత్రమే ఉండేది. 1996-2004 నడుమ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో అప్పటి సీఎం చంద్రబాబు చొరవతో పూతలపట్టు- నాయుడుపేటకు ఫోర్ లేన్ రోడ్డు మంజూరైంది. భూసేకరణ సంబంధిత సమస్యలతో ప్రాజెక్టు సుదీర్ఘ కాలం పెండింగులో పడింది. 2014-19 నడుమ తిరిగి చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు బంగారుపాలెం మండలం మొగిలి నుంచీ పూతలపట్టు మండలం రంగంపేట, చంద్రగిరి, తిరుపతి మీదుగా నాయుడుపేటకు సిక్స్ లేన్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు వెళ్లాయి. కేంద్రం వెంటనే ఆమోదించినా భూసేకరణ విషయంలో పలువురు రైతులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో మొగిలి నుంచి చంద్రగిరి వరకూ పనులు పూర్తయ్యాయి. చంద్రగిరి నుంచి రేణిగుంట వరకూ చాలాచోట్ల పెండింగులో ఉన్నాయి. ఇక, రేణిగుంట- నాయుడుపేట నడుమ 2022 జనవరి 31న పనులు ప్రారంభమయ్యాయి. హైబ్రిడ్ అన్యుటీ మోడ్ పద్ధతిలో నిర్మాణం జరిగింది. సిక్స్ లేన్ రోడ్డుకు అనుబంధంగా అన్ని గ్రామాల వద్దా సర్వీసు రోడ్లు, 3 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, 5 వెహిక్యులర్ అండర్ పాస్‌లు, 7 ఫ్లై ఓవర్లు, 15 బ్రిడ్జిలు, 56.827 కిలోమీటర్ల డ్రైన్లు కూడా నిర్మించారు.

ఊపందుకోనున్న పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలు

సిక్స్ లేన్ రోడ్డు నిర్మాణం.. ఈ ప్రాంత స్వరూప స్వభావాలను సమూలంగా మార్చివేయనుంది. అభివృద్ధి అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. నాయుడుపేట నుంచీ దక్షిణంగా తడ పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. నాయుడుపేట కూడా పారిశ్రామిక కేంద్రంగా మారుతోంది. ఇప్పటికే ఆ మండలంలో మేనకూరు సెజ్‌తో పాటు ఏపీఐఐసీకి చెందిన పారిశ్రామిక వాడలున్నాయి. నాయుడుపేట నుంచీ ఉత్తరంగా కోట, చిల్లకూరు, గూడూరు వైపు సాగరమాల, భారత్‌మాల రోడ్డు ప్రాజెక్టులు, క్రిస్ సిటీ వంటి అభివృద్ధి ప్రాజెక్టులు శరవేగంగా రూపు దిద్దుకుంటున్నాయి. ఈ రోడ్ కనెక్టివిటీ ఏర్పడడం వల్ల వరదయ్యపాలెం, సత్యవేడు మండలాల్లోని శ్రీసిటీ, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లోని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కులకు ప్రాధాన్యం పెరుగుతోంది. అంతిమంగా పారిశ్రామిక, ఆర్థిక కార్యలాపాలు జోరందుకోనున్నాయి. దీనివల్ల జిల్లాకు, రాష్ట్రానికి ఆర్థికాదాయంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. ఇంకో వైపు రియల్‌ఎస్టేట్ పరంగా భూముల విలువ గణనీయంగా పెరగనుంది. దాని వల్ల రైతులు, స్థలాల యజమానులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశాలు ఏర్పడుతున్నాయి.

సిక్స్ లేన్ రోడ్డుతో ప్రమాదాలకు చెక్

రేణిగుంట- నాయుడుపేట సిక్స్ లేన్ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టినట్టయింది. ఇది వరకు డబుల్ రోడ్డు ఉండేటప్పుడు విపరీతమైన ట్రాఫిక్ వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగేవి. నగటున ఏడాదికి యాభై మందికిపైగా మృత్యువాత పడేవారు. క్షతగాత్రుల సంఖ్య మరీ ఎక్కువగా వుండేది. ఈ మార్గంలో ప్రయాణమంటేనే వాహనదారులు, ప్రయాణికులు భయపడే వారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారైతే.. రాత్రిళ్లు ఏ వాహనం ఢీకొట్టి వెళ్లిందో కూడా తెలిసే అవకాశం ఉండేది కాదు. ఇప్పుడు ఆరు వరుసల రోడ్డు కావడంతో వాహనాల ఓవర్ టేకింగ్ సమస్య కావడం లేదు. ఫలితంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు తగ్గాయి.

తగ్గిన ప్రయాణ సమయం

ఇదివరకూ రేణిగుంట-నాయుడుపేట నడుమ 55 కిలోమీటర్లు బస్సులో వెళ్లాలంటే రెండు గంటలు.. కార్లు, జీపులైతే గంటన్నర సమయం పట్టేది. ఇపుడు సిక్స్ లేన్ రోడ్డు పూర్తి కావడంతో మరో రెండు కిలోమీటర్ల దూరం పెరిగినా.. బస్సులో గంట, కార్లు, జీపుల్లో అయితే 45 నిమిషాల్లో చేరుకోగలుగుతున్నారు.



మన్నసముద్రం వద్ద సిద్ధమైన టోల్‌ప్లాజా

సారా రహిత జిల్లాగా తిరుపతి

● కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రకటన

తిరుపతి(కలెక్టరేట్), మే 1(ఆంధ్రజ్యోతి): తిరుపతిని సారారహిత జిల్లాగా ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం ఎస్పీ హర్షవర్ధనరాజు, జిల్లా అటవీశాఖ అధికారి వివేక్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్‌తో కలిసి ఆయన నాటుసారాపై సమీక్షించారు. నవోదయం 2.0లో భాగంగా చంద్రగిరి, శ్రీకాళహస్తి, పుత్తూరు, నాగలాపురం మండలాల్లో నాటుసారా తయారీ గ్రామాలను గుర్తించి మూడు నెలలుగా అన్ని శాఖల సమన్వయంతో ప్రజల్లో అవగాహన తీసుకొచ్చామన్నారు. 153 మంది పాత నేరస్థులను బైండోవర్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో 18 గ్రామాలను.. ఏడు మండలాలను సారా రహిత మండలాలుగా తీర్మానించామన్నారు. వివిధ శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, ఏఈఎస్ వాసుదేవ చౌదరి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

ఫలించిన నవోదయం-2


తిరుపతి(నేరవిభాగం), మే 1 (ఆంధ్రజ్యోతి): నవోదయం-2 ఫలించింది. తిరుపతి సారా రహిత జిల్లాగా మారింది. దశలవారీగా రాష్ట్రాన్ని సారా రహితంగా మార్చేందుకు ప్రభుత్వం నవోదయం-2 కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలోనే తొలిసారిగా తిరుపతిని సారా రహిత జిల్లాగా ప్రకటించాలనే ఉద్దేశ్యంతో కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనరు విజయశేఖర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వర రెడ్డి, ఏఈఎస్ వాసుదేవ చౌదరి, ఇతర అధికారులు, సిబ్బంది పని చేశారు. ఏడు మండలాల పరిధిలోని 18 గ్రామాల్లో సారా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. మూడు నెలలుగా రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్, అటవీశాఖ అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించారు. సారా తయారీ.. విక్రయ ప్రాంతాలను గుర్తించారు. వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేశారు. మరోవైపు ఎస్పీ హర్షవర్ధనరాజు డ్రోన్ల ద్వారా సారా తయారీ, నిల్వ కేంద్రాలను గుర్తించేలా చర్యలు చేపట్టారు. ఇక, సారా తయారీ గ్రామాల్లో తరచూ కార్డెన్ సెర్చ్ నిర్వహించి పాత నేరస్తులను బైండోవర్ చేయడం, తనిఖీలు చేపట్టడం, సారా వల్ల కలిగే అనర్థాలపై గ్రామ, మండల స్థాయి కమిటీల ద్వారా అవగాహన కల్పించడం.. ఇలా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కృషి ఫలించింది. దీంతో తిరుపతిని సారా రహిత జిల్లాగా కలెక్టర్ గురువారం ప్రకటించారు. ఇక్కడితో వదిలేయకుండా.. మళ్లీ కొద్ది రోజుల పాటు గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించనున్నారు. ఎక్కడా సారా తయారీ, విక్రయాలు లేకుండా చూసి ప్రతి రోజూ కలెక్టర్‌కు అధికారులు నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

తూకివాకం పంచాయతీలో పింఛన్లు అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్



తొలిరోజు 95.72శాతం పింఛన్ల పంపిణీ

తిరుపతి(కలెక్టరేట్),మే 1(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో తొలిరోజైన గురువారం సాయంత్రం 7.30 గంటలకు 95.72 శాతం పంపిణీ చేశారు. ఉదయం 6.30గంటల నుంచే జిల్లాలోని 691 సచివాలయాల పరిధిలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ మొదలు పెట్టారు. 2,61,230 మందికి గాను రాత్రి 7.30గంటలకు 2,50,049 మందికి(95.72శాతం) పంపిణీ చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, ఏపీడీ ప్రభావతి తెలిపారు. రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడంతో కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను అభినందించారు. కలెక్టర్ వెంకటేశ్వర్ రేణిగుంట మండలం తూకివాకంలో పంపిణీ చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ఈ నెలా కందిపప్పు లేదు

జిల్లాలోని 5.92 లక్షల రేషన్‌కార్డులకు దాదాపు ఐదు టన్నుల కందిపప్పు అవసరం. కానీ, 500 కిలోల బఫర్ స్టాక్ మాత్రమే పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు చెప్పారు. ఈ లెక్కన శుక్రవారం నుంచి రేషన్‌లో కందిపప్పు ఇవ్వడం లేదు. బియ్యం, చక్కెర పంపిణీకే పరిమితం కానున్నారు. వైసీపీ ప్రభుత్వంలో కార్డుదారులకు కందిపప్పు ఇవ్వలేదు. చాలావరకు బియ్యానికే పరిమితమైంది. కూటమి అధికారంలోకి వచ్చాక బియ్యం, చక్కెర, కందిపప్పుతో పాటు చిరుధాన్యాలనూ సరఫరా చేస్తామని చెప్పారు. రెండు నెలలు కందిపప్పుతో పాటు జొన్నలూ ఇచ్చారు. రెండు నెలలుగా కందిపప్పు అరకొరగా సరఫరా అవుతోంది. ఈ నెలలో 500 కిలోలకే పరిమితమైంది. రాష్ట్రస్థాయిలో కందిపప్పు సరఫరాకు టెండర్ల ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. ఇదీ ఓ కారణమని తెలుస్తోంది. జూన్ నుంచి కందిపప్పు సరఫరా అవుతుందని తెలిసింది.

- తిరుపతి(నేరవిభాగం), ఆంధ్రజ్యోతి

మొదలైన 'వేసవి' క్రీడలు

జిల్లా వ్యాప్తంగా గురువారం ఉదయం వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయి. శాప్ ఆధ్వర్యంలో తిరుపతి అర్బన్ పరిధిలో 25, రూరల్‌లో 25, డీఎస్‌ఏ కోచ్‌ల ఆధ్వర్యంలో 16, ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఆరు కేంద్రాలు అందుబాటులోకి తెచ్చారు. వివిధ క్రీడాంశాల్లో పాల్గొనేందుకు బాలబాలికలు తరలివచ్చారు. ఉదయం, సాయంత్రం రెండు గంటల చొప్పున గడిపారు. పీడీలు, కోచ్‌లు మెరుగైన ఏర్పాట్లు చేయడంతో క్రీడాకారులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమం ముగిసే వరకు సదుపాయాలు కొనసాగిస్తామని డీఎస్‌డీవో సయ్యద్‌సాహెబ్ తెలిపారు.

- తిరుపతి(క్రీడలు), ఆంధ్రజ్యోతి



శ్రీనివాస క్రీడా సముదాయంలో...

'సాగరమాల' పరిహారం కోసం రైతుల నిరసన



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దారు రాజేంద్ర

నాయుడుపేట, మే 1(ఆంధ్రజ్యోతి): సాగరమాల రోడ్డు కోసం భూము లిచ్చిన తమకు ఇంతవరకు పరిహారం అందలేదంటూ నాయుడుపేట మండలం కాపులూరు గ్రామానికి చెందిన రైతులు గురువారం నిరసన తెలిపారు. సాగరమాల రోడ్డుకు కాపులూరు గ్రామానికి చెందిన 23మంది రైతులు పది ఎకరాల భూమి ఇచ్చామని, అయితే ఇంతవరకు పరిహారం అందించలేని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పరిహారం చెల్లించకుంటే సాగరమాల రోడ్డు పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై తహసీల్దారు రాజేంద్ర రైతులతో మాట్లాడు తూ 15 రోజుల్లో పరిహారం అందజేస్తామని చెప్పారు.

విహారయాత్రలో విషాదం

కృష్ణా ఘాట్‌లో వెంకటగిరి బాలుడి మృతి



మురళి (ఫైల్‌ఫొటో)

వెంకటగిరి, మే 1(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల్లో విహార యాత్రకు వెళ్లిన బాలుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన విజయవాడ కృష్ణా ఘాట్‌లో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.... వెంకటగిరికి చెందిన ఆకుల నరసింహారావు కుమారుడు మురళి(14) 9వ తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో రెండు రోజుల క్రితం మురళి తన మేనత్త సుభాషిణితో కలిసి విహార యాత్రగా విజయవాడకు వెళ్లాడు. బుధవారం కృష్ణా ఘాట్‌లో స్నానానికి వెళ్లిన మురళి ప్రమాదవశాత్తు నదిలో మునిగి మృతి చెందాడు.

ఈతకెళ్లి యువకుడి మృతి



నవీన్ (ఫైల్‌ఫొటో)

చిట్టమూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పల్లంపర్తి గ్రామానికి చెందిన బట్టా నవీన్(23) ఈతకెళ్లి గుంతలో పడి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... నవీన్ తడలోని ఓ కంపెనీలో పని చేస్తున్నాడు. గురువారం మేడే సందర్భంగా సెలవు కావడంతో స్నేహితుడు నాగార్జునతో కలసి ఊరిబయట ఉన్న గుంతలో ఈత కొట్టేందుకు వెళాడు. గుంతలోకి దూకిన నవీన్ బయటకు రాకపోవడంతో నాగార్జున గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. గ్రామ స్తులు వచ్చేటప్పటికే నవీన్ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిన్న బలరామయ్య తెలిపారు.

కాళంగిలో స్నానానికి వెళ్లిన యువకుడి మృతి

సూళ్లూరుపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ సమీపంలో కాళంగినదిలో స్నానానికి వెళ్లి జి.మునస్వామి(27) అనే యువ కుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకొంది. పోలీసుల సమాచారం మేరకు... తమిళనాడుకు చెందిన మునస్వామి కొంతకాలంగా సూళ్లూరుపేటలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు. గురువారం కాళంగిలో స్నానానికి వెళ్లి మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం తెలుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతుడి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగిన యువతి మృతి

దక్కిలి, మే 1(ఆంధ్రజ్యోతి) పురుగుల మందు తాగి నెల్లూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న చల్లా గీత(18) గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ శివశంకర్ తెలిపారు. గూడూరు మండలం వెందోడు గ్రామానికి చెందిన గీత ఇంట్లో వాళ్లతో అలిగి గత నెల 25 తేదీన దక్కిలి మండలం శ్రీరాంపల్లిలోని తన మేనమామ హరికృష్ణ ఇంటికి వెళ్లింది. ఆ మరుసటి రోజు పొలాల వద్దకు వెళ్లి పురుగుమందు తాగింది. అపస్మారక స్థితిలో పడి వుండడాన్ని మేకల కాపరులు గమనించి కుటుంసభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం

తడ, మే 1 (ఆంధ్రజ్యోతి): దేశంలో అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం జరుగుతోందని, ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం తడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చేసి ప్రజలను అవమాన పరిచిందన్నారు. అమరావతి దేశంలో గొప్ప రాజధానిగా రూపుదిద్దుకునేలా చంద్రబాబు చర్యలు చేపట్టారని, ఇందుకు అందరం సహకరించాలన్నారు. శుక్రవారం ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లేందుకు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, టీడీపీ నాయకులు సెల్వం, ఫణి, వేలూరు చంద్రయ్య, వేనాటి రాజారెడ్డి, సుధాకర్, దేశప్పన్, రవి పాల్గొన్నారు.

ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాల ఏర్పాటు కృషి

తడ, మే 1 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇండోర్, అవుట్‌డోర్ మినీ స్టేడియాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. తడ ఉన్నత పాఠశాల మైదానంలో ఏఎస్ఆర్ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ప్రారంభించారు.

హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి

వెంకటగిరి టౌన్, మే 1(ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 22న హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి మల్లిఖార్జున్ తెలిపారు. గురువారం స్థానిక పాతకోట వీరాంజనేయస్వామి ఆలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. రామాంజనేయులు, రమకృష్ణ, విజయలక్ష్మి, డిల్లీబాబు, ఆనంద్, రామారావు, అనిల్, కృష్ణయ్య, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గూడూరు అర్బన్, మే 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక మాళవ్యానగర్‌లోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఖాళీ సీట్ల భర్తీకి అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. 3వ తరగతిలో ఎస్టీలకు 32, ఎస్సీలకు 5, బీసీలకు 2, ఓసీలకు 1 సీటు ఖాళీ ఉన్నాయి. అలాగే 4వ తరగతిలో 31, 5లో 28, 6లో 9, 8లో 1 సీట్లకు ఎస్టీ విద్యార్థినులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9441766714, 8885372878 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

కోట, మే 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చిట్టేడు బాలికల ఐటీఐలో మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అద్దంకి రాజేశ్వరరావు కోరారు. డ్రాఫ్ట్‌మెన్ సివిల్ 24, ఎలక్ట్రీషియన్ 20, ఫిట్టర్ 20, మెకానిక్స్ 24, మెకానిక్ డీజిల్ 48, వెల్డర్ 40సీట్లు ఖాళీలు ఉన్నాయన్నారు. ఈనెల 25వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 24 నుంచి జూన్ 26వరకు సర్టిఫికెట్ల పరిశీలిస్తామని, జూన్ 2నుంచి 10వ తేదీ వరకు కౌన్సెలింగ్ ద్వారా సీట్లు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. వివరాలకు 8008583423, 8498066674 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.





ఒకే గదిలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు - నిర్మాణం పూర్తయినా ప్రారంభం కాని భవనం

ఇరుకు గదిలో ఎనిమిది మంది

తాళ్వాయిపాడు సచివాలయ సిబ్బంది పాట్లు

పెళ్లకూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): పెళ్లకూరు మండలంలోని తాళ్వాయిపాడు పంచాయతీ కార్యాలయానికి ఒకే గది ఉంది. గత వైసీపీ ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చాక పంచాయతీ కార్యాలయ గదిలోనే గ్రామ సచివాలయం కూడా ఏర్పాటు చేశారు. అనంతరం సచివాలయానికి నూతన భవనం నిర్మించేందుకు అనుమతి మంజూరు చేశారు. నూతన సచివాలయ నిర్మాణం చేపట్టి దాదాపుగా పూర్తి చేసిన ప్పటికీ బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ భవనాన్ని అప్పగించలేదు. దీంతో పంచాయతీ కార్యాలయంలోని ఇరుకు గదిలో అసౌకర్యాల నడుమ ఎనిమిది మంది సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే నూతన భవనంలోకి మారతామని చెప్పారు.

చట్టాలపై కార్మికులు అవగాహన కలిగి ఉండాలి



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి మీనాక్షి సుందరి

నాయుడుపేట టౌన్, మే 1 (ఆంధ్రజ్యోతి): కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి అన్నారు. గురువారం మేడే సందర్భంగా స్థానిక అంబేడ్కర్ భవనంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి మాట్లాడుతూ కార్మికులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైతే లీగల్ సెల్ అథారిటీ ద్వారా ఉచితంగా న్యాయసేవ అందిస్తామన్నారు. సమస్యలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే ప్రభుత్వం తరఫున న్యాయవాదిని ఏర్పాటు చేసి న్యాయపరమైన సలహాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆశా చెంచుకిష్టయ్య, కమిషనర్ ఫజులుల్లా, న్యాయవాదులు వెందోటి పార్థసారధిరెడ్డి, మండిగ సోమశేఖర్, పసల గంగాప్రసాద్, కిషోర్, చదలవాడ కుమార్, దారా రవి, కార్మిక సంఘ నాయకుడు చాపల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేసిన ఘనత చంద్రబాబుదే: విజయశ్రీ





తడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ - వెంకటగిరి పట్టణంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పింఛన్లు అందజేత

తడ, మే 1 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం తడలో ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4వేలు పింఛను అందిస్తున్న ఘనత చంద్రబాబుదేనన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి మురళీరెడ్డి, నాయకులు నీలకంఠం, బొమ్మల ఫణి, వేలూరు చంద్రయ్య, పార్థసారధి, రవి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి: పట్టణంలోని 4వ వార్డులో వృద్ధులకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పింఛన్లు పంపిణీ చేశారు. తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కేవీకే ప్రసాద్ నాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధరం, అవ్వారు సత్యనారాయణ, కాపా శ్రీనివాసులు నాయుడు, వెంకటముని, మంకు ఆనంద్, తోట కృష్ణయ్య, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని చెన్నూరు గ్రామంలో లబ్ధిదారులకు తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హేమకుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.





గూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు - చిట్టమూరు: కొత్తగుంట ఆటో స్టాండ్ వద్ద కార్మిక దినోత్సవ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు గణపర్తి కిషోర్ నాయుడు, ఎస్ఐ చిన్న బలరామయ్య

ఘనంగా మేడే వేడుకలు

గూడూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గురువారం మేడే వేడుకలను సీపీఎం, సీపీఐ, అనుబంధ సంఘాలు, పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, శివకుమార్, వెంకట్రామిరెడ్డి, బీవీ రమణయ్య, శంకరయ్య, మధు, శేఖరాచారి, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఆటో కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్, శశికుమార్, సీవీఆర్ కుమార్, నారాయణ, రాఘవులు, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్: పట్టణంలో కార్మికులు మేడే వేడుకలను జరుపుకున్నారు. కార్మికులతో కలిసి టీడీపీ నాయకులు రఫీ, నెలవల రాజేష్ పట్టణంలో మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అంతకు అలాగే గోమతి సెంటర్ వద్ద గ్రామీణ వృత్తికళాకారులు మేడే వేడుకలు నిర్వహించారు. నేతాజీ కళావేదిక నాయకుడు జయరామయ్య, టీడీపీ నాయకుడు రఫీ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్, కార్మిక సంఘ నాయకులు అలీ, శ్రీనివాసులు, ప్రేమ్ నజీర్, ఖలీల్, బాబు, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

తడ: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. స్థానిక బజారు కూడలిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కుమార్, నాయకులు వెంకటేష్, చల్లయ్య, రాజా, ఏడుమలై పాల్గొన్నారు.

ఓజిలి: స్థానిక బస్టాండు వద్ద ఆటో యూనియన్ నాయకులు జెండాను ఆవిష్కరించారు. మిఠాయిలు పంచిపెట్టారు.

చిట్టమూరు: మండల పరిధిలోని కొత్తగుంట ఆటో స్టాండ్‌లో మేడే వేడుకలు జరుపుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గణపర్తి కిషోర్ నాయుడు, ఎస్ఐ చిన్న బలరామయ్య కార్మికులతో కలసి జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రసూల్, అంగనవాడి కార్యకర్త షాహినాబీ, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి రైల్వేస్టేషన్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. రైల్వేస్టేషన్ వద్ద డీఆర్ఈయూ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు లక్ష్మయ్య, అల్లెయ్య, చంద్రశేఖర్, పద్మనాభం, ప్రభాకర్, హైమావతి, రాకేష్ బాబు, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దక్కిలి: మోపూరు క్రాస్‌రోడ్డులోని విద్యుత్ శాఖ కార్యాలయంలో కార్మికులు జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, ప్రసాద్, ముస్తానియా, రవి చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

కోట: మండల పరిధిలోని ఉచ్చూరువారిపాళెం, కోట పట్టణంలో మేడే వేడుకలు జరిగాయి. సీపీఎం నాయకుడు హరినాథ్, రమణయ్య, కృష్ణయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

వెంకటగిరి టౌన్: పట్టణంలోని కాళహస్తి శేషయ్య స్మారక భవనం, ఆర్టీసీ డిపో వద్ద సీఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు జరిగాయి. అనంతరం ర్యాలీ నిర్వహించారు. రమణయ్య, చిన ఓబయ్య, అజిత, వడ్డిపల్లి చెంగయ్య, బాకృష్ణయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు దీపిక



దీపిక

గూడూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): గూడూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దీపిక రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయరాలు విజయలక్ష్మి గురువారం తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా బీచ్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలి మండలం తుమ్మలపెంట బీచ్ వద్ద ఇటీవల జరిగిన బాలికల బీచ్ కబడ్డీ పోటీల్లో దీపిక ప్రతిభచాటి రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఈనెల 3నుంచి 6వ తేదీ వరకు కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ టోర్నమెంట్‌లో ఉమ్మడి నెల్లూరు జిల్లా జట్టు తరఫున దీపిక పాల్గొంటుందని విజయలక్ష్మి చెప్పారు. విద్యార్థినులను క్రీడలలో ప్రోత్సహించేందుకు మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంస్థ సహకారాన్ని అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

మున్సిపాలిటీ మేనేజరుగా ఉరుకుందమ్మ



నాయుడుపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మున్సిపాలిటీ మేనేజరుగా ఉరుకుందమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న ఉరుకుందమ్మ పదోన్నతిపై మేనేజరుగా ఇక్కడకు బదిలీ అయ్యారు.

రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు చొరవ తీసుకోండి

సూళ్లూరుపేట, మే 1 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణ నడిబొడ్డులో ఉన్న రైల్వే గేటు మూతపడితే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని కోరుతూ శ్రీహరికోట రిటైర్డ్ ఉద్యోగులు గురువారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని కలిసి వినతి పత్రం అందజేశారు. పలు కంపెనీలకు వెళ్లే బస్సుల వల్ల ఉత్పన్నమవుతున్న ట్రాఫిక్ సమస్య, హోలీక్రాస్ సర్కిల్ వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలకు నివారణ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అదే విధంగా ఆర్యభట్ట నగర్‌లో మురుగు కాలువలను బాగు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో శ్రీహరికోట విశ్రాంత ఉద్యోగులు కుమారస్వామి, పళణి, నారాయణ, కనక రాజు, బాలయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే అమరావతి నిర్మాణం: పాశిం

గూడూరు అర్బన్, మే 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధాని అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ సభను విజయవంతం చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని విస్మరించిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు అమరావతిని దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ప్రధాని మోదీ సభను విజయ వంతం చేసేందుకు గూడూరు నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లేందుకు ఏర్పాటు చేశామన్నారు.

ఆలయ నిర్మాణానికి నెలవల రూ.50వేల విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న నెలవల

నాయుడుపేట, మే 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని కానూరు రాజుపాలెం గ్రామంలో మాతాపరేశ్వరి ఆలయ నిర్మాణానికి సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం రూ.50వేలు విరాళం ఇచ్చారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని తన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, నాయకులు వెంపళ్ల వెంకటేశ్వర్లు, కానూరు గోపాల్‌కృష్ణ, నెలవల ప్రసాద్‌యాదవ్, జగం కలింగి, పారిచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థికి కలెక్టర్ అభినందన



చరణ్‌తేజను సన్మానించి, మెమెంటో అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

చిల్లకూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 574 మార్కులు సాధించిన చిల్లకూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి చరణ్‌తేజను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సన్మానించారు. మెమెంటోను అందజేసి అభినందించారు. గురువారం తిరుపతి కలెక్టర్‌లో జరిగిన కార్యక్రమంలో డీసీవో గీత, ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

జామాయిల్ తోట దగ్ధం

చిట్టమూరు, మే 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లూరు గ్రామస్తుడు దినేష్ రెడ్డికి చెందిన ఆరెకరాల జామాయిల్ తోటకు నిప్పంటుకొని దగ్ధం అయింది. కోట పట్నంలోని అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.



కృష్ణతేజ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో గురువారం జరిగిన తన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ చైర్మన్, సీబీఎస్ తేజ కృష్ణమూర్తి వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి. ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు, సుమలత దంపతులు, తిరుమల ఆయిల్ డిస్ట్రిబ్యూటర్స్ తిరుపతి ఎండీ జెట్టి సతీష్, జెట్టి కవిత తదితరులు పాల్గొన్నారు. చదలవాడకు పలువురు నేతలు, విద్యాసంస్థల బోధన, బోధనేతర సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



20నుంచి ఎల్ఎల్ఎం

ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మే 1 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని లా కాలేజీల్లో నిర్వహిస్తున్న ఎల్ఎల్ఎం కోర్సు ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షల షెడ్యూల్‌ను పరీక్షల విభాగం గురువారం విడుదల చేసింది. 20 నుంచి 23వ తేదీ వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈనెల 1 నుంచి 9వ తేదీ దాకా గడువు విధించారు. 14వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకూ నిర్వహిస్తారని ఎస్వీయూ పరీక్షల అధికారి రాజమాణిక్యం తెలిపారు.